





నాటకాలు

భక్తి,జ్ఞాన,పురాణ,జానపద

పాండవ విజయము







సదాశివ సమారంభాం


గురు దకిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 5010010086043

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పాండవవిజయము

(ఏడంకముల నాటకము)

గ్రంథకర్త
జొన్నలగడ్డ వేంకటరాధాకృష్ణయ్యగారు



పబ్లిషర్సు:
కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి

[వెల 1—0—0

పాత్రలవివరము

పురుషులు

కృష్ణుఁడు

ధర్మరాజు	పాండవులు
భీముఁడు	
అర్జునుఁడు	
నకులుఁడు	
సహదేవుఁడు	

అభిమన్యుఁడు—అర్జునుని కుమారుఁడు

భీష్ముఁడు

దుర్యోధనుఁడు—కౌరవరాజేంద్రుఁడు

కర్ణుఁడు—అంగరాజు

ద్రోణాచార్యుఁడు

అశ్వత్థామ—ద్రోణనందనుఁడు

కృపాచార్యుఁడు

శల్యుఁడు—మద్రేశ్వరుఁడు

సైంధవుఁడు

సంజయుఁడు

సుందరకుఁడు—యుద్ధవార్తలను ధర్మజునితోఁ జెప్పిన చారుఁడు.

ఒకమాట

క్రొత్తపద్యములరచించుటకంటె రసవత్తరములగు భారతములోని పద్యముల నుదహరించుట యుక్తము అని యెంచి యిట్లొనరించితిని.

గ్రంథకర్త.

శ్రీ

పాండవవిజయము

ప్రథమాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : శ్రీకృష్ణార్జునులు]

కృష్ణుడు—

ఉ. అర్జున ! చూచితే మనబలావళి నిల్లఁగలంచుచున్న వాఁ
డార్జితశౌర్యసంపదయు నుగ్రభుజాబల వైభవంబు వి
స్ఫూర్జిత విక్రమోద్ధతియుఁ జూపి వదీనుతుఁ డిట్టిచోట నీ
దుర్జయదర్ప విభ్రమము దోఁపఁగఁ జేయక యున్కి యొప్పునే

త్వరపడుము. పాండవ సైన్యంబులు చెల్లాచెదరగునట్లు తీవ్ర నారాచంబులచే నొప్పించుచున్న యీగంగానందనునిపై నవమోఘాస్త్రంబులఁ బ్రయోగింపుము అల్లదే చూడుము మాతనివంక.

ఉ. శాంతనవుం డనేక బలవంతతతి నుద్భటశౌర్యసాగరు
ర్దాంత పరాక్రమస్ఫురణగాఁకి సముజ్జ్వల శాతసాయక
క్రాంతపరీత నిర్మథిత కంపిత పాతితమూర్తిఁ జేసి యు
త్క్రాంతరయంబునం దనరథంబుగతుల్ మెఱయం బ్రదీప్తుఁడై

అర్జు—బావా ! వాసుదేవా ! సైనికుల దోర్గర్వం బఖర్వంబు సేయు నామహాపౌరుషశాలి; అనివార్య తేజోనిధియగు నాపగానందనుని శౌర్యమూర్తిం జూడ కరచరణంబులు కంపించుచున్నవి. రణభూమిం బడియున్న యీసైనికుల మృతకళేబరంబుల కనుం గొన్నకొలఁదిని హృదయము ధైర్యముం గోల్పోవుచున్నయది.

ఆ. సకలబంధుజనులఁ జంపి గౌరవహీన
మైన రాజ్యమహిమ యేను బడసి
యనఘ! యేమి సుకృత మాచరించినవాఁడ
నగుదు? మనము గోలుపడయ్యె ననికి

కృ — ఆహా! తుదకు మోహము పుట్టినట్లున్నది!

ఉ. పాండవసైన్యముల్ గలఁగి పారెడు, సిగ్గరివీరిలోన నా
క్కొండును భీష్మఘోరాగ్నిని మగఁటిమి నోపఁగలేఁడ యింద్రపు
త్త్రుండును జాలనొవ్వడిరి తూగడు నిట్టిదియైన నేఁడ తీ
ర్పుండె యితండు కౌరవనృపాలు సమస్త మనోరథంబులున్.

అర్జునుఁడు ధైర్యవిహీనుఁడై వెనుకంజవేయుచున్నతఱి సేనార
కుండరాడు. ఓహో! పాండవసేనలారా! ఇంకసందియంబుడిగి వేవేగ
యిండ్లకుంబోయి యుధిష్ఠిరనృపాలుని పట్టాభిషేక ప్రయత్నంబుల
నొనరింపుఁడు. మీరెవ్వరును సంగ్రామమొనరింప నక్కఱలేదు. అర్జునా!
నీవుకూడ శిబిరంబునకుఁబోవచ్చును ఓగంగాతనయా, భీష్మాచార్యా!
నేటితోడనే నీసంగరరంగప్రతాప మంతయుఁ జల్లారగలదు ఓసుదర్శనా
యుధమా! రమ్ము! సైనికులారా! నాప్రతిన నాకర్ణింపుఁడు.

శా. గంగానందనుఁ గూల్చి ద్రోణుపని నక్కం జేసి కౌరవ్య వీ
రాంగమ్ముల్ నుఱుమాడి శత్రుబలసైన్యంబెల్ల మాయించి యి
త్తుం గౌంతేయుల కిమ్మహీవలయమున్ దుర్దాంతచంచద్భుజా
సంగస్ఫూర్జిత చక్రవిక్రమ కళాసక్రీడ నోన్మాదినై

(రథమునుండి క్రిందికురుకును)

భీష్మ — ఓహో! చక్రము ముట్టనని శపథముచేసియు పార్థుండు నిరు
త్సాహంబున వెనుకంజవేయుచున్నాఁడని గ్రహించి, సధ
ర్మ్యుండగు నాతని విజయోపేతుం జేయుటకై వాసుదేవుండు

సంగ్రామోన్ముఖుండగుచున్నాఁడు కృష్ణా! రమ్ము! నీచే వధ్యుఁడనగు భాగ్యము గలుగుచో నింకనాకుఁ గావలసినదేమి? రమ్ము! వధింపుము. ధర్మమార్గానువర్తనుండైన యుధిష్ఠిరుని చతురంభోధివలయితమైన ధరణీమండలాధినాథుం జేయుము.

కృ—(భీష్మునిపై నుఱుకఁబోవును)

అర్జు—బావా!

ఉ. కోపము సంహరింపు యదుపుంగవ పాండవకోటి కెల్లనుం
దేవవు గావె నీవిటు లధీరతఁ బూనికి దప్పి సంప్రతి
జ్ఞావిధుఁడైన ధర్మసుతు శౌర్యము ధైర్యము బాహువీర్యమున్
రూపఱిపోవఁ జేసెదె యనురూపమె నీకిది లోకనాయకా.

అదియునుంగాక కేశవా!

చ. ఇటుదగునయ్య కృష్ణ! శపియింపుము సాత్యకిఁ బంపినాఁడ నిం
కటు చనితేని నీదగు మహోన్నతిఁ గౌరవసేనయందు మా
పుట యవలీలనౌను. ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే
కటకట! నా పరాక్రమము గాసిగఁ జక్రముచేత నంటితే.

కృ—నీపలికిన ప్రతిజ్ఞావాక్యము వీడినది. అప్పటి నీదృఢప్రతిజ్ఞలివ్వాడు నేటిబీరకాయ సామ్యంబున బీరంబులుగాఁ దోచుచున్నయవి. ఎట్లైనను నేను రణంబు మానువాఁడనుగాను—

అర్జు—బలభద్రసోదరా!

ఉ. కయ్యము సేయనేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ
వియ్యెడఁ దప్పితేని జగమేమనునింక నీవు పోరులన్
జేయ్యుటగప్పి నాపయిఁ గడంగిన భీష్ముని పాటు నూతురా
వయ్య! రథంబు మీఁదికిటు లాశ్రితమానసు వీటఁబుత్తురే.

కృ—(శాంతించి) అర్జునా! శాంతించుటకు నీకు సిగ్గు కలుగుట లేదా! గంగానందనుని ప్రతాపాగ్ని కెన్నివేలమంది పాండవ

పైనిక లింధనమా? భీష్ముఁడు వయోవృద్ధుఁడని యుపేక్ష సేయుచుంటివో — లేక పితామహుఁడని యభిమానము చూపుచుంటివో.

అర్జు—బావా! ధనుర్విద్యాకుశలుండగు నాకని కేనీడు కానుగాని, నీవు మావతుండవు గారియుండఁగ కౌరవసేనకు భీష్మాచార్యుండే వంగాని ద్రోణాచార్యుండైనఁగాని సేనాధ్యక్షులైనను జయము బబ్బుట నిశ్చయముగదా!

కృ—భీష్ముఁడు జీవించియున్నంతవఱకు మీకు జయము కల్గుట కల్ల. మీరందఱును నేఁటిరాత్రి యాతని కడకుఁ బోయి విజయమునకు గల్గు సాధనంబు నడుగుఁడు. రమ్ము పోదము. మనమేగి ధర్మరాజు నిందులకుఁ బురికొల్పుదము.

(కృష్ణార్జునులు నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

భీష్ముని మందిరము

[ప్రవేశము : పాండవులు, కృష్ణుఁడు]

భీష్మ—కుంతీ నందనులారా! కూర్చుండుఁడు కృష్ణా! [illegible] అర్ఘ్యాసనంబు నధిష్ఠింపుము ధర్మజా!

కం. ఇచ్చటికి మీరందఱు
వచ్చినపని యేమి యేదివలసిన నడుగుం
డిచ్చెద మున్నర నైనను
జెచ్చెరఁ దనకొని ఘటింపఁ జేసెద బ్రీతిన్.

ధర్మ—శాంతనవా! నీవు కౌరవుల పక్షమునాని కదనమొనరించుచున్నం
దున మాసైన్యము క్రమక్రమంబుగ క్షీణించుచున్నది.

ఉ. చిచ్చఱకన్నుమూసికొని చేత త్రిశూలముడాసి లీలమై
వచ్చిన రుద్రుచందమున ప్రాలుదు వీవనిలోన నోర్వఁగా
వచ్చునె? నిన్ను నెట్టి మగవానికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెట్టిధిన్ గెలువవచ్చు మహాత్మ! యెఱుంగఁజెప్పవే.

భీష్మ—కౌంతేయులారా!

గీ. ఇట్టిహాసిగ నన్ను మీరెఱింగి యిచట
కిందఱును వచ్చి యక్కట యిట్టులడుగ
మీకుఁ బ్రియమైన కార్యంబు మేలుకొనఁగఁ
గనుట కంటెను సుకృతంబు గలదె నాకు?

పుట్టినప్పుడు లేక నడుమ దైవం బిచ్చిన పురుషత్వంబు కల వానితోఁ గయ్యంబునేయ నట్టివాఁడు శిఖండి. అతనిం బురస్కరించుకొని వచ్చి పార్థుండు యేయు శరంబు లేతున్నయెడ నను నొప్పించి పడఁగొట్టినచోఁ దక్కుంగల ధార్తరాష్ట్రవీరుల జయించుట సులభసాధ్యంబు. మీకు మేలగునుఁ బోయిరండు.

ధర్మ—కృతార్థులమైతిమి తాతా! పోయివత్తుము.

(నిష్క్రమణ)

ద్వితీయ రంగము

[పాండవశిబిరము—ప్రవేశము కృష్ణార్జునులు]

అర్జున—బావా! నీ విఁతగా బోధించినను నేనీ కార్యభారమును బూన
జాలను. నాకుఁ జాల విచారము కలుగుచున్నది.

ఉ. [illegible]టి! [illegible] మును [illegible] [illegible]
ద్రౌపది [illegible] దలంచుచు [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ధర్మము
[illegible] [illegible] ధర్మ [illegible] క్రూర [illegible]?

కృ—కిరీటీ! ధనుర్విద్యా కౌశల మునం దెవని దిగంతవిశ్రాంత యశం శార్జించితివో [illegible] నీలో సంపూర్ణం బుగా [illegible] సుమీ.

ఉ. క్రూరతకోర్చి [illegible] రో[illegible] [illegible] [illegible]గూలన్
వైరుల జంపి భూ ప్రజల [illegible] గలిగించి [illegible]
గోరరిగాంచు [illegible] [illegible] [illegible] బాధ్యతని
సారముగా బలారికి [illegible] [illegible] ప్రసిద్ధమే.

మఱియును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బున విజృంభించిన సందర్భము. జ్ఞప్తికి దెచ్చుకొనుము

చ. అని మొనసొర్చి భీష్ము [illegible] [illegible] [illegible]. [illegible]
ల్లను వినియుండగా నిటు [illegible] [illegible] [illegible]
సన తగు రాజధర్మ [illegible] [illegible] [illegible]మే
నిను విధివంచె [illegible] [illegible] [illegible].

అర్జు—కృష్ణా! ద్రుపదాత్మజ [illegible] [illegible] [illegible] [illegible]
గారణమట కాదా! [illegible] [illegible] యుద్ధమున జేయుచు
సేనాపతి [illegible] [illegible] [illegible] [illegible]
గింతును.

కృష్ణ — వెఱ్ఱివాఁడా!

ఉ. నీ వొకరుండు దక్కఁగ ననింద్యపరాక్రమశాలి భీష్ముఁడుం
జావఁగనేయ నెవ్వఁడును జాలఁడు నిల్వఁ బవిత్రభంగులన్
దైవము చూపఁ బోలఁ గనిబాఁకున లుబ్ధుఁడు బాలుఁడౌఁగా
ద్రోవఁగవచ్చునే యెటులు ద్రోచిన బోవదు పోఁడుచుండుమీ.

రమ్ము, భీష్మాచార్యుండు నంగలు దిని శ్రీప్రసవ్యాక్యతంబు, గాలించ వలె. నీకు విజయంబు చేకూరవలె, తెలిసినదా?

(నిష్క్రమణము)

శ్రీ

పాండవవిజయము

ద్వితీయాంకము

ప్రథమరంగము.

[ప్రవేశము—దుర్యోధనుఁడు, కర్ణుఁడు]

దుర్యో—అంగరాజా! శాంతనవుఁడు గతించిన కారణమున సేనాపత్య
మాటు సంపూర్ణముగా నంతరించినది. ఇఁక మన సేనలకు అధి
పతిగా నెవరిని నిర్ణయించవలెనో తోఁచకున్నది.

క. సేనాపతిత్వమునకుం
బూని కొలిచెదు వయస్యుఁడు బోధింపఁగ దీను
నేన యశుఁ గర్ణధారివి
హీనుండగు కలుము జలధి నీదలేదు ధ్రువముగా.

కర్ణా! నీవే యుచితుఁడవు తెప్పగా నాలోచించి నిర్ణయింపఁ
నాని నీశ్యమిం చేర్చఁ సమర్థుఁడవు.

కర్ణ—గాంధారేయా! ఎవ్వరెవ్వని యెప్పుడు గలవు? నీ సేనాపత్యమునకు
సంగరకళాకుశలురు కారె?

సీ. అధిప నీ మాధులుండుఁడు సేనాపతి
త్వమునకు శాంతనవుఁడే గురుఁడు
యుండదు వంశవిప్రవరుండు గురుండుబు
నాగాస్యులు యశఃకాయుఁడై నిల్చు

వారిముఖ్యులఁ జేయవచ్చునే యొక్కరుఁ
గ్గ రొన్న, మత్పార్శ్వస్థబుద్ధి
నన్నులు వివరీక్షింప కలుగిన గురుఁడు
నారు గావలయు నిప్పుడును ద్రోణుఁ

గీ. ప్రవిమలఁ గాంచన గాత్రుఁడ యుద్ధరంగ
వత్సమునను నాచార్యులను ద్రోణులనుచు
విధిధరణి క్రోధమునను నరుడాయుధ్ధుండధి
బలుడను భూగోళంబును గట్టుచు పట్టి మనిపి.

దుర్యో—శిరి ! ఎవఁడురా అక్కడ ?
సేవ—(ప్రవేశించి) దేవా ! జయము ! జయము !
దుర్యో—శిరి ! నీవు శీఘ్రముగ ద్రోణాచార్యుల దోడ్కొనిరమ్ము.

(ద్రోణాచార్యులు ప్రవేశించెదరు)

దుర్యో—ఆచార్యవరేణ్యా ! నమస్కారము. ఈ పీఠమున నుపవిష్టులుకండు.
ద్రోణా—దీర్ఘాయురస్తు (కూర్చుండి) సుయోధనా ! నన్ను రావించిన కార్యం బెద్దియో యెఱుఁగవచ్చునా ?
దుర్యో—ఆచార్యా !

ఉ. ప్రాయమునందె కౌరవుల పక్షమునందలి మహానీయులెల్లరన్
సాయకధారలన్ భుజాబలము చూపఁగఁ గార్యసిద్ధికై
ధ్యేయము బుద్ధి నొప్పఁగను ధర్మము వర్తిల్ల మున్ను గాం
గేయుఁడు నాకు నిల్లిడి సేనకుఁ బతియై సుభావమున్

గంగానందను శరణాగత మనకుఁ దీఱని నష్టము కలిగినది. నాయకుఁడు లేని సైన్యము వ్యర్థమైనది. ఉమహారణంబున నీవుఁ దక్క కౌరవసేనాధిపత్యంబు వహింప సమర్థులు కావున నాయందు దయ్యనార్పశ్యముంచి, సర్వసేనానాయకత్వము నంగీకరించి, శత్రువుల నిర్జించి, నాకు సంతోషముఁ గూర్చుటకు ప్రార్థన మొనర్చుచున్నాను.

ద్రోణా — అంగనృపాల! కృపాచార్యుని మహావీరుం గారా!

ఉ. వేదములుం దదంగములు వింతగఁగా నొకగొంత నేర్చు ధై
ర్యాదిగుణంబు లెంతొ గలవాని నను సుంకిటివాని గాఁగ న
త్యాదరవృత్తి మీరు విడ నాశనముం గొని యాశఁ జేసియా
గాదన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథుని కొల్వుఁ దీర్పగాన్.

మరియు

శా. భవ్యంబైన బలాధిపత్యమునకుం బట్టంబుఁ గట్టందు వ
స్త్రవ్యాకీర్ణగజాదియై మిఱియు సైన్యశ్రేణిఁ బాలించి కౌ
రవ్యోత్సాహముఁ బెంచి మాన్యగుణ వీరవ్రాతముం ద్రుంచి నా
దివ్యాస్త్రంబులఁ బంచి పాండవుల గీటిన్ శాసనఁ జేయించెదన్.

మరియుఁ గౌరవనాథా! భీష్మాచార్యుని యనంతరము నస్మ
ద్భవత్సేనాపతిం జేసి గౌరవించినందులకు నేను పరమహర్షానందభరితాంతః
కరణుండనై యొక వరంబిచ్చెదఁ గోరుము నను.

దుర్యో — భారద్వాజా! నీ వనుగ్రహించిన ట్లేను వరంబుం గోర
కుండుట భావ్యము గాదు.

కం. వరమిచ్చెదేనిఁ గోరెదఁ
బరమహితము ధర్మపుత్రుఁ బ్రాణముతోడన్
దొరకమున బట్టి భుజాఢ్యా
కరకొని రావలయు నాస్థానంబునకున్.

ద్రోణా — సుయోధన!

చ. అకట! యజాతశత్రుఁడను నిప్పుల కుప్పను నిక్కమయ్యె వా
నికిఁ గురునాథ యిట్టులతనిం బెగఁ జూచుటఁ గోరఁ గాక బ
ట్టికొనుట గోరి తివ్విధము చెప్పగ మంతయు నిత్తమంగు గో
ర్కికిఁ గతమేమి పాండవుల గెల్చుతెఱన్ నగమిఁ దలంచితే.

అతనిం బట్టి తెచ్చి యిచ్చెదో నేమునేయుదువు? జయోపేతుండ
నని పించుకొని, రాజ్యమున నర్ధభాగ మిచ్చెదవా? లేక యాతని
నిటకు రాయించి, యెల్లరి నిర్ఘాంతపఱచ వధింతువా?

దుర్యో—ఆచార్యోత్తమా! నాయుద్దేశము తను శాసింగింప కుండ
నుండగలనా?

సీ. ఆధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ
గోపించి గాండీవి నరకులంబు
నణఁచును మనమాపి [illegible] ప్రాణంబులను
జంపితిమేని, ప్రచండచక్ర
ధారఁ గౌరవకోటిల శేతిరాజ్యంబు
గోవిందుఁ డీఁ [illegible] గొంతి [illegible]
[illegible] యుధిష్ఠిరుఁ గాచుచు నోంపక
తెల్పు [illegible] తెనఁగొంచు

గీ. [illegible] [illegible] [illegible] [illegible]
తో [illegible] [illegible] యెల్ల
దొంగు మానవపతి [illegible] దో [illegible] కాలిఁ
బెద్దకాల మేనేఁడుఁ బృథ్వి యెల్ల

ద్రోణా—దుర్యోధన! నా తుదిప్రాణము [illegible] ంథము.

చం. నరుఁ జేసనాచ్చనేని విను నాదిదుము[illegible] మేనొకండ నే
నురగణ[illegible]న ప్రేలిఁగొని చూడఁగఁజాలదు వాఁడు లేనిచో
దిరముయి పోరనిచ్చిన యుధిష్ఠిరు ద్రౌపది పుట్టినింటి కే
వుడు పెఱిగంది చూడనుప్పుఁడు[illegible] జెపట్టి తెచ్చెదన్.

దుర్యో—ధన్యుఁడనైతి. ఓరీ సేవకా!

సేవ—దేవా! చిత్తము!

దుర్యో—ధనురాచార్యుండగు ద్రోణాచార్యుని ప్రతినను సైన్యమం
జాటింపింపుము[illegible] [illegible] నును [illegible]నితోఁ జెప్పుము.

(నిష్క్రమణ) (తెరపడును)

ద్వితీయ రంగము

స్థలము : పాండవ శిబిరము

(ధర్మజ భీమ నకులార్జునులు ప్రవేశింతురు)

ధర్మ—(విచారముతో) పార్థా! ధనురాచార్యుండగు గురుని ప్రతిన వింటివి కదా! కర్తవ్యమేమి?

అర్జు—సోదరా! ఎందులకు నిష్కారణంబుగ వంతం జెందెదవు? మహాశూరులము, జగదేకవీరుల మని ఖ్యాతిఁగాంచిన నేమందరము నుండ, నాపదలకు ప్రతిబంధ్యుండగు ద్వారకానాథుండగు శ్రీకృష్ణుండుండ నీ వెందులకు చింతించెదవు. ద్రోణుండనగా గ్రీఁడుండను నిన్నెట్లు నవమానింపఁగలరో చూచెదఁగాక.

చ. అలవిమెఱుంగ కిమ్మెయిని గురాసి దలంచిరిగాక ధాత్రరా
ష్ట్రిలుఁ ద్రిజగంబులుం గొనక నస్మదగణ్య జయప్రదోర్బలముల్
బలవదరాతి ప్రాణహర భంజన! నీవని భంగపడ్డనే
యిలఁ గలఁబుత్తె? యోధ? యిటు లేటికి నాయెడ నింగలింగెదే.

రమ్ము. అల్లదిగో దిగంతరాళముల ప్రతిధ్వనించునట్లు భేరీకాహళధ్వనులు మార్మ్రోగుచున్నవి సోదరులారా! రండు వేగముగ నేగి సైన్యంబుల బురికొల్పుదము.

ధర్మ—పార్థా! ద్రుపదనందనుండు సేనాపతిగ నయ్యాకార్యంబును సన్నద్ధముఁ జేయఁజాలఁడు నీవును వాసుదేవుఁడును గలిసి సంశప్తకుల గర్వమణఁచిరండు.

అర్జు—తమయాజ్ఞ ననుసరించి, యిదేపోయి విజయులమై తిరిగి వచ్చెదము.

(అందరు నిష్క్రమింతురు)

శ్రీ

పాండవవిజయము

తృతీయాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : పాండవులు, అభిమన్యుఁడు.]

ధర్మ—సోదరులారా, ద్రోణాచార్యుఁడు సైన్యాధిపత్యము వహించి మూఁడవదినము తెలినది. అతఁడు దుర్యోధనుని సమ్ముఖమునఁ బ్రతినబూనినట్లు నన్ను బంధింపఁ జాలకపోయినను, రణస్థలి నిక్కముగఁ జూచిన నానాఁటికి మనసైన్యము క్షీణించి పడుచున్నదను నెపమున నేఁడాతఁడు దుర్భేద్యంబగు పద్మవ్యూహమును బన్నినాఁడనియు, సమగ్రంబుగ మొగంబున నానుకొలిపి, రక్షకులుగాను లేక నాంబికాధరుని భూపతులైన శల్యకృతవర్మ భూరిశ్రవస్సుల శల్యాదుల నిలిపి యుంచెనని యుద్ధభూమినుండి యేతెంచిన చారకుఁడు తెలిపినాఁడు. ఈచక్రవ్యూహమును భేదించు తెఱఁగు నెఱింగిన శ్రీకృష్ణార్జునులు సంశప్తకగణంబును నిర్జింప నరిగి యుండుటవలనను కార్యమేమి. సమిచేయుటకును తోఁచకున్నది.

భీమ—ఈ చక్రవ్యూహమును భేదింపఁగలవారు మనలో నింకెవ్వరును లేరా ?

ధర్మ—లేరేమో! శక్తికొలఁది కేతుకిటుంటినను సాహసోద్వేగంపద్ధుర్ని రీతమ్మామును నాఁడు ఇది నాభ్రమం యౌవ్వనము కూడ నీవ్యూహ ప్రత్యూహంబుల బొచ్చి తెరఁగెఱుంగను. (అభిమన్యు వచ్చె

శించి) నాయనా, కిరీటినందన, పార్థుఁడును, దేవకీ నందనుఁ డును మమ్ము గెలిచేయకుండునట్లు నీవీ యుగ్రముము జేలు కొని పోయి, మాకుఁ బ్రమోద మొసంగుచున్నావా!

అభి—తండ్రీ! నాకావ్యూహంబు జొచ్చు యుపాయము తెలియుం గాని, యద్దాని నుండి విడివడి తిరిగివచ్చు తెరుంగనే.

ధర్మ—నాయనా! ఉత్తరామనోవల్లభ!

కం. వెరవిఁ గొనినీవు పొచ్చిన
బిరుదనఁ జొచ్చెదము రిపులు పెల్లగిలగ నా
దరము ను మాకిది యెఱిఁగుము
నుతినట్టి వరంబు దీని నొసగుము పుత్రా!

భీము—కుమారా! నూదిమొన మోపు నంత స్థలము నేర్పించితివేని, రయంబున జొచ్చి యుదీయ గదాదండంబు గొని శత్రు శిరంబులఁ దుత్తునియ లొనరింపనా; బాహ్యమునుండి యు రణాస్త్ర లీలఁ బ్రాణములకుఁ దెగించి పోరుట తప్ప యుక్తివ్యూహంబుల రచించు వెరవులను, భేదించు తెరంగులను నెఱుంగనుగదా!

అభి—తండ్రీ! నా పలుకు లాలకింపుము.

చ. ననువిను కీచకాంతక మనంబున ద్రోణుఁడు మెచ్చ జొచ్చియ
మ్మొనఁ గలఁగింపకిట్లు కురుముఖ్యులు ధర్మసుతుండు గారవిం
చిన జతనంబు నిష్ఫలము సేయుదు నీ సరోజాక్షు సుభద్రయున్
దనయునిఁ గాంచి సంతసముఁ దాల్చుట యంతయు రిత్తబుత్తునే.

అదియునుంగాక.

చ. ఇది యొక చిన్నవాఁడ దరి యొక్కడు మూకలఁ గ్రుంగు దోలెడుం గదుపుల వెల్వగోవకుని కైవడినంచు, జగంబు నుతింపఁ జే సెద విని మామ ప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు నంతసిల్ల బె ట్టిదుఁడగు కౌరవేంద్రు నిజ దర్పమయ్యెడు భంగి, చేర్చెదన్.

నకు—నాయనా, అభిమన్యుకుమార, పార్థుఁడు లేఁడని తలంచియో ఆచార్యుండిట్టి మాయావ్యూహమును బన్నియున్నాఁడు. మా కెవ్వరికిని యీవ్యూహమును భేదించు క్రమము తెలియకునికిన్ని వంపవలసివచ్చినది. నాయనా, నిర్వక్రపరాక్రమసంపన్నుండ వై రణంబు విలుంగుదువుగాక, సింహాగ్ర సత్త్వంబున మేమెల్ల రమును కౌరవుల యూథమూపుదము. తండ్రీ, విజయోపేతుండ వై తిరిగిరమ్ము.

సహ—సుభద్రానందన, సంగరరంగమున యోధానుయోధులగు కౌర వవీరులున్నారు.

తే. బాలుఁడవు నీవు కుంభజ [illegible]
వారలు ప్రౌఢులు పెక్కురు [illegible]
జొచ్చి యెటులింక నీచేతఁ [illegible]
గాదు [illegible]

[illegible]

అభి—[illegible]

ధర్మ—(అభిమన్యు [illegible]

అభి—[illegible]

([illegible])

అనుబంధము 1

ధర్మ—భీమనకుల సహదేవులారా, విరాటుని రణస్థలి కరుగుడు నాకు సహాయ్యముగ నింటనుండ నగత్యము లేదు. పోయి యభిమన్యు కుమారునకు సాయ పడుడు. నేను ద్రౌపది శిబిరంబునకుం జనెద. నెప్పటికప్పుడు పరిచారకుండగు సుందరకునిచే యుద్ధ వార్తలం దెలియం జేయుచుండుండు.

భీమ—(చిత్తము)

ద్వితీయరంగము

ద్రౌపది—హా! నేడు మీవదనమండలము విషాదనీరదచ్ఛన్నంబై యుండుటకు హేతువేమో యెఱుఁగవచ్చునా?

ధర్మ—పాంచాలీ! నిరంతరము నాచిత్తంబున కొండలపాటు సకంపం జేయునది యీ మహాసంగ్రామమే యని తెలియవో. మఱియు నాచార్యుండు పన్నిన వ్యూహభంగమునకై కిరీటి యిచ్చోటలేని కారణమున సుభద్రానందను నాజికిం బంపవలసి వచ్చినది. కుమారుని క్షేమసమాచారము నాలింప నాహృదయము తత్తరపడుచున్నది. అదియుంగాక నాచార్యవరేణ్యుడు నన్ను సప్రాణంబుగ బంధించి సుయోధనున కర్పింతునని ప్రతినఁ బూనియున్నాఁడు. అదియును మదీయ ఖేదంబునకుఁ గారణంబై యున్నది.

ద్రౌపది—స్వామీ, దైవానుకూలము నాకెప్పుడు నింకను యనుగ్రహము జనింప కున్నది. ఎన్నిగండంబులం బడుచుంటిమి నాథా.

సేవ—(ప్రవేశించి) దేవా! జయము! జయము! సంగ్రామోదంతమును దెలుప సుందరకుం డేతెంచి యున్నాడు.

ధర్మ—వానిని సత్వరముగ లోనఁ బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము!

సుంద—(ప్రవేశించి) దేవా! యుధిష్ఠిర మహారాజా! జయము! జయము.

ధర్మ—సుందరకా! సంగ్రామవృత్తాంతము నెరుఁగ నాచిత్తం బెంతయుఁ దత్తఱపడుచున్నది. అభిమన్యుకుమారుఁ డెవ్విధమున రణంబున మెలంగెనో సవిస్తరంబుగఁ దెలుపుము.

సుంద—దేవా రణరంగంబున నరదంబు నెరుఁగు మీఱినట్లు సొరఁగు సింద్రదనందనుం డనన్యభేద్యంబగు మొగ్గరంబుఁ జొచ్చి, మహా సముద్రమునం దిరుగు మందరశైలంబువలె గహనంబున వ్యాప్తంబగు ననలంబు కరణి నవ్వీరుండు వివిధ హారావంబుల శత్రువులు గుండెలవియఁ జేయుచు, ధనుష్టంకారంబులు దిక్కులు పిక్కటిల్లఁ జేయు దేయుచు నిరుచుచు, సూతుల విగతాసులం జేయుచు నరిపీనుల కాండంబులంగుమ్మరించు చీకాకు పరచుచుటంజూచి కృపాచార్య కృతవర్మ, శల్య, సౌబల దుస్ససేన సుయోధనులు కోపా వేశంబున సభ్యాభిమన్యు సౌభద్రు నెదుర్కొనిరి.

ధర—(ఆత్రముతో) పిదప నేమి జరిగినది?

సుంద—ప్రభూ! సుభద్రాతనూభవుండంత రెట్టించిన ధైర్యోత్సాహములతో, ద్రోణాది మహావీరుల శరంబులం దనయమోఘాస్త్రంబులచే మార్గమధ్యముననే ఖండించుచు, నాయోధవరుల డెందంబులు కొందలమందఁజేసి, తాను కోదండసింగంబు కరణి, కర్ణుపయింటమికి. క్రూరనారాచముచే నాతని ప్రక్కించి, శల్యుని

మూర్ఛాగతు నొనర్చి, తన్నుం గని నకులుం డెన్న శల్యసోదరుని యమసదనంబునకు నతిథిం గావించి దుశ్శాసనుఁ జూచిన గానప్పు వెలుంగుచు న ప్రాగస్తమిత శ్శిఖానపాటిలం బలె నొప్పెన్.

ధర్మ—ఆహా! కుమారుని విజృంభణమును గూర్చి వినఁగొలంది కాయ మానంద పులకాంకురితం బగుచున్నది సుందరకా! తరువాత

సుంద—తరువాత నో ప్రభూ కృపాచార్య కృతవర్మ ద్రోణకర్ణాది యోధులు చీకాకుపడి చెల్లాచెదరై యున్న తమసేనలం జేరఁ బిలిచి, రథనేమి గజఘట ఘీంకార సింహనాదమేదుర రోదోంతరరౌద్రంబుగా సౌభద్రుని జుట్టుముట్టి రప్పుడు కిరీటినందనుండు భల్లాంజలి కఠోర క్షురప్ర నారాచ ప్రభృతి బాణంబులచే నయ్యరివీరులం గలఁగుచు నడఁచె. అంత ద్రోణుం డయ్యాశ్రితపార్థసుతుండు ప్రళయకాలభానుండ నూర్జితుండై వెలుంగొందుచుండెనని దుశ్శాసనుండు రయంబున జనుదెంచి, యభిమన్యుకుమారుపైఁ గవియ నతండును సత్యవ్రతవిచిత్రంబగు దశరథ లాఘవంబుం జూపించుచు దుశ్శాసనుని విల్లు ద్రుంచి యాతనితో నిట్లనియె.

ఉ. అనఘుని ధర్మనందనుని నావలఁ బట్టిన నీవు కొల్వుఁ బ
ల్కిన ఫలమింక జేసెదఁ జలింపక యుండుము నీవు నిల్వుమీ
నిను లఘుచిత్తు క్రూరు నవినీతు మదాంధుని ద్రుంచి నమ్మఁ బెం
చిన గరువంపుఁ దండ్రి ఋణంబు నెత్తినలాగు ఋణంబుఁ దీర్చెదన్.

ధర్మ—సెబాస్ కుమారా! చక్కఁగాఁ బలికితివి పిదప—

సుంద—చిత్తము మహారాజా! సౌభద్రుండు డాక యమ్ము ప్రయోగింప దుశ్శాసనుండు మూర్ఛిల్లె నంత సారథి రథచోదకుం డరదంబు నొండొక దెసకుం దోలుకొని పోయె పిదప నభి

మన్యకుమారుండు తన్నెదుర్కొన్న యంగరాజును నాతని సహోదరుని తీవ్రనారాచంబుల నొప్పించె. ప్రళయకాలధారాధర స్ఫీతనిర్ఘాతచ్ఛటాభీలంబగు బెడిదంపు టంపఱసై పంజాలక కౌరవసైన్యంబు దశదిశలం బరుగులిడం జొచ్చిరి—

ధర్మ—సుందరకా! భీమనకుల సహదేవులేమైరి?

సుంద—దేవా! తొల్లి తామరణ్యవాసం బొనరించు కాలంబున ద్రౌపదీదేవి కారణంబున భీమునిచే భంగపడి, జయద్రథుండు పరమేశ్వరుం గూర్చి తపం బొనరించె నంత నా త్రిశూలి సైంధవుని గరిష్ఠ తపోనిష్ఠాతిశయంబునకు సంతసించి, వరంబు కోరుకొనుమన్న, నీశ్వరుండు కిరీటిం దక్క దక్కిన నలువుర నొక్క దినంబున రణమున నానఁగలుగుదువు గాక యని వరమొసంగె నది యిప్పుడు ఘటిల్లె—

ధర్మ—అక్కటా! మనదుర్దృష్టవశంబున నాఁటివరమిప్పుడే ఘటిల్ల వలయునా? తరువాత—.

సుంద—తరువాత నో మహారాజా, స్వసేనం బర్జుననందనుండాకీ మూర్ఛితుండయ్యె నప్పుడతడు రుక్మరథుండను కుమారుని పైఁ గవిసి మడిసెం బిదప సుయోధన తనూభవుండగు లక్ష్మణకుమారుండు నిజబాహాశక్తితో సంగరమున విక్రమించె నరనందనుండు వాడి యమ్ములం బ్రయోగించి, లక్ష్మణకుమారుం జంపె. కోపాగ్నిజ్వాలల వెడఁగ్రక్కుచు దనయు నొడిసిన బృహద్బలుని మగధరాజనందనుఁడై యశ్వకేతుని దుశ్శాసన సూనుని నదిచి, సుయోధనుండు భయవిషాద మగ్నమానసుండై కర్ణుం బురికొలుప నయ్యంగరాజు ద్రోణాచార్యునితో వంచనమూలమున గాని అర్జునాత్మజుని గెలువలేమని పలికె నప్పుడందఱును నొక్కుమ్మడిని మనకుమారునిపైఁ బడిరి.

కం. గురుఁ డశ్వంబులఁ గూల్చెను
వరభవనముగఁ గృపుఁడు వంపెసారథి నశ్మి
నరసుతుఁ డనాయుధుఁడును
విరథుండును నగుట నూఁటవెర పేదివశిన్.

ధర్మ — అక్కటా! ఎంతకష్టము సంభవించినది! విరథుఁడగు నర్జు
నాత్మజుఁ డేమొనర్చె

మంద — బాలుఁను బలకయుఁగొని కౌరవయోధులపై గవియు నాచా
ర్యుఁ డభిమన్యునిచేత నున్న బలకను విశిఖబల్లంబున దుత్తునియ
లొనర్చె నవుడు

గీ. శకుని కృతవర్మ కృపకర్ణశల్యముఖ్యు
లైన యోధులు పెక్కండ్రు రథులదిశల
బొదివి యతని కరంబున బొలుచు చక్ర
మలశి తునియలుగా నేసి రాగ్రహమున.

సుభద్రాతనయుఁడంత మహార్థిభవించిన రౌద్రంబుపోలె నశ్వ
త్థామ నెదుర్కొన నతెండు వలాయితుండయ్యెనవు డుందదు
సాయుధులై సౌభద్రునిపై బడిరి — ఇంతదనుక నేజూచివచ్చితి
ప్రభూ.

ధర్మ — హాకుమారా! నిన్ను కదనస్థలికంపి నిక్కనముగా వంచితుఁ
డనైతిని.

క. బాలుఁడు సుకుమారుఁడు పై
కాలముల జొచ్చి యెదుగడనక యని మొనసార
జాలుఁడు చోరఁడని వనిచితి
నేలా సన్నానదోన మెరుఁగగ వచ్చున్

ద్రౌపది — నాథా! పర్యవసానము తెలియకుండ వగుచుట మంగళ
ప్రదము కాదుగదా.

ధర్మ—సతీమణీ! పర్యవసానమని సందియం బెందులకు? పదుగురొక్కు-మ్మడి నిరాయుధుఁడగు కుమారుం దాఁకినపుడు జరుగున దేమో గ్రహింపఁ జాలవా?

తెరలో

ఓ కౌరవయోధులార నిస్సహాయుండై యున్నతరి నభిమన్యుం గూల్చుటేటి ధర్మము?

ధర్మ—హా! అభిమన్యుకుమారా! సువ్యాంగవగ విషాదజలధి నిర్మగ్నులఁ గావించితివా?

(మూర్ఛిల్లును)

ద్రౌపది—హా సుభద్రాపుత్రా! మా యుదరంబుల దుఃఖాగ్ని రగుల్కొలిపి పరమ పదించితివా తండ్రీ!

ధర్మ—(మూర్ఛనుండి లేచి) హా భువనైకవీర, అయ్యయ్యో, నేనెంత పాపకర్ముఁడను? ఎంత గురదృష్టవంతుఁడను? ఎంత యవివేకిని అక్కటా,

గీ. కొడుకుఁ బోఁడగాన కర్జునుఁ డడిగెనేని
వానితో నింక నేమనువాఁడ వారికి
నతని గారాబు చెలియలి కధికదుఃఖ
మేన చేసితి వగవంగ నేమిగలదు?

ఉ. దానవులంత వాసికిని వచ్చినయాపదఁ దీర్పఁగాలకే
యానుటిలట్టి బల్పగలనైనను వ్రేల్మిడిఁ ద్రుంచు నాజిన
వ్యాపవి యాత్మజుండు పగవారలచే హతుఁడైన దుర్గతిం
జేసి యులంతఁ జేష్టుడఁగ జేసె విధాతృని కేమి సెప్పుదున్

అదిగాక—

చ. కొడుకువధింప శిరస్సు గుదికోటిసి నెట్టిన యల్లియాపుమా
పెనుసకడంగి, పార్థుఁడెదఁ బేర్చిన శోకము నార్పఁజాలునే

వృథమిధనంబు నాకము విభూతియుఁ జేరినయేని నల్లన
వ్యథ నభిమన్యు నెమ్మొగము వేఁగు పాలును బోలకేర్చునే.

అయ్యయ్యో, నేఁడు పార్థుని మొగ మెట్లు జూతును! నాహృదయ మభిమన్యువధముఁ దలఁచుకొన్నప్పుడెల్ల శతధా వ్రయ్యలగు చున్నదిగదా!

తే. వానిఁ బోడిదలోకమై యేఁగఁబోని
నైతిఁ బోఁగన్నఁ బుత్రశోకాతురత్వ
మున నితాంత వివర్ణతఁ బొంగుచుండి
జూడకుండెదు వాఁడ నర్జును మొగంబు

సుందరకా, బాణమిటు తెమ్ము. నేను రణరంగంబున కరిగి శత్రుసంహారం బొనర్చి, వీరస్వర్గమునందు కుమారుం గలిసి కొనియెద.

ద్రోణ—అల్లదిగో, దేవదత్తపాంచజన్యశంఖారావములు వినవచ్చుచున్నవి శ్రీకృష్ణుండును కిరీటియు సంశప్తకుల నిర్జించి వచ్చుచున్నట్లున్నది.

[శ్రీకృష్ణార్జునులు శిబిరమునకు ప్రవేశము

అర్జునుడు—బావా, నిజమోపేసులనై యరుదెంచిన మన కిప్పుడ దుర్నిమిత్తంబులు తోఁచుచున్నవేల?

క. సైనికులు నన్నుఁ గనుఁగొని
యాననములు వాంచి తొలఁగి యరిగెదరు యే
మానేఁడు వేణువీణా
గానస్వరములును వీటఁ గనఁగఁ గృష్ణా.

గీ. అలరు మొగముతోడ నభిమన్యుఁ డెల్లెడ
నెదురు రాఁడు నాకు నెట్టిహేతు

చెవుల సోఁకు నోళ్ళ చేవెట్టి కలఁచిన
భంగిఁ ద్రిప్పికొన దొడంగె మనము.

కృ—పార్థా! ఎందులకు లేనిపోని యనుమానములు? ఇది ద్రౌపది శిబిరము నీవిందుఁ బ్రవేశింపరాదుగదా, ఓరీ ఎవఁడురా అక్కడ?

సేవ—దేవా, ఏమియాజ్ఞ.

ధర్మ—హా! భువనైకవీర, అభిమన్యుకుమార!

అర్జు—బావా, అగ్రజుని పలుకులు వింటివా?

ధర్మ—(ప్రవేశించును)

అర్జు—అగ్రజా,

క. ధనురాచార్యుఁడు దగఁ బ
న్నిన పద్మవ్యూహ మెదురు లేరు చొరఁబం
చను మానింపఁగలేనిఁ జొరదు
మనరుగదా మీయుపాయముఁ బొలియఁగొనెన్

అయ్యయ్యో ఎంతవిపత్తు సంభవించినది?

ఉ. అమ్మనసొమ్ముచొప్పు దెలియన్ వినఁగోరుచుఁగాని యిమ్ములం
గ్రమ్మఱుభంగి వాఁడు వినఁగానఁడు దీనినెఱుంగ కున్కిఁ బా
పమ్మునఁబోయి మీరు ప్రారంభించిన నక్కఁజొచ్చి యోధబృం
దమ్ములచేత ద్రుగ్గఁడుగదా కురువీరులు చుట్టుముట్టినన్.

ధర్మ—అభిమన్యునిఁ జంపించుకొన్న దురాత్ముఁడను నేనే. కలిమి హీనుఁడనై రాజ్యసుఖాపేక్ష నమాత్యుండనగు కుమారుని కటనంబునకంపిన పాపాత్ముఁడను నేనే.

అర్జు—అక్కటా. కుమారా!

సీ. హంసతూలిక పాన్పునందుఁ బొందెడు మేను
కఠినంపునేలలోఁ గదిసెనేఁడు

గొడుగుల నీడపై నడరఁజన్నగు మోము
పొరిఁబర్వు పెంధూళి గ్రుంగెనేఁడు
లలనలు లీలమై గొలువనుండెడు భోగి
వలభులలో నున్నవాఁడు నేడు
నానాజనములకు నాథుఁడై శోభిల్లు
దొర యనాథత్వంబుఁ బొరసె నేఁడు
ఆ. వినయరతుఁడు హృదయవిభుఁడు సుభద్రగా
రాబుట్టి మగలరాజమాన
ధనుఁడు దివిజరాజసునుమఁడు నాజెలి
కాఁడుముద్దులాడు లేఁడు నేఁడు.

ఉ. అక్కట, మందభాగ్యుననట్టి తనూభవరత్న మెవ్విధిన్
దక్కె విధాతనిర్దయుఁడొసంగఁబను నే కడు మేలివస్తువుల్
పెక్కుదినంబులుస్కయరి బృందము పిల్చినఁ బోటుబంటనై
యుక్కఁ జెకేఁపపోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్.

అగ్రజా, యుధిష్ఠిరా,

ఉ. పావనినేఁటియుండఁ దోకొపార్థుఁడు చప్పటలేఁడె యొండుమై
బోఁవగఁబంచితే ద్రుపదుఁబోరికి సాత్యకిరాక తక్కెనే
భూవర, మత్స్యనాథుఁడెటుపోయెను డెన్నరమైన నీకునుం
గావఁగ రాక తక్కెనో తెగంగతమేమి సుభద్రపట్టికిన్.

కృ—అర్జునా, ఊరడిల్లుము. నాకు మేనల్లుండగుటచే నభిమన్యుని దుర్మరణమునకు నా చిత్తంబును ఖేదాయత్తంబుగాక పోలేదు. అయిన జననమరణములు జీవులకు సహజములుకదా!

చ. ఇటుఁదగునయ్య శూరులకు నిల్లునఁ శోకద యిట్లురాజెపో
మిటికినలందరకా సునసేమకొని యాయుధజీవనంబునాఁ

మటయు నెఱుంగవే రిపులద్రుంచి యశంబిలనించి పుత్రుడై
కట్టి దివిచూఱుకోల్ ప్రియముకాకిది యప్రియమే తలంపగాన్.

గీ. ఎఱుఁగవలయు దానినెఱిఁగి కోపించుఁడగు
నట్టిపీను వగవవగు నెపార్థ
నీదువంతనూచి నీవారలందఱు
దీనులైరి వీరిఁదేర్పవలదె?

అర్జు—అన్నా! అభిమన్యుండు రణంబున నెట్లు మలఁగెనో తెలిపి దుఃఖోద్విగ్నంబై యున్న నాహృదయంబున కొంకింతశాంతిఁ గల్గింపుము.

ధర్మ—నాశాబాలుని శౌర్యమును వర్ణింప నోరెట్లాడును? సుందరకుఁడు "కుమారుఁడు సంగరరంగమున మధ్యందిన మార్తాండుని వలె వెలింగె" ననివర్ణించె. ఆదుష్టుఁడు సైంధవనాధుఁడు భీమాదుల నిరోధింపకున్నచో కుమారుఁడు సురక్షితుఁడై యుండుఁగదా!

అర్జు—ఆసైంధవుఁడే మత్తనూజుని మృతికిఁ గారణంబయ్యెనా! ఓరోరి సైంధవహంతకా! ఎంతపనిచేసితివి. అగ్రజా! బావా!

మ. వినుఁడీనాదుప్రతిజ్ఞ నీవు నిఖిలోర్వీనాథులుగా సింధురా
జనవశ్యంబును నెల్లి సంపుదు భయస్థుండై నిశాఁజొచ్చినన్
వనజాక్షున్ శరణంబువేఁడినను గర్వంబేది నన్నుందగు
గనినం బోరుదొలంగబోయిన నెఱుంగుఁగాని వత్స్యావ్రతా.

మఱియును,

చ. అనిమిషదైత్యకింపురుషులాదిగ నెవ్వరువచ్చి కాచినం
దునుముదు నెల్లిసైంధవునిఁ దోయజమిత్రుఁడు గ్రుంకకుండుమున్
న్ననరవరేణ్య యిత్తెఱగు నాకొనరింపక రాకయున్ననే
ననలము సొచ్చువాఁడ నృపులందఱు జూడగ గాండివంబుతోన్.

కృ—అర్జునా! ఎంతపొరపాటొనరించితివి. దుర్యోధనాదులు నీప్రతిజ్ఞ నాకర్ణించి సింధురాజునెందైన నిగూఢముగ నుంచినచో నేమి చేయవలెను? ఇట్లు ప్రాణము విడచినలాభమేమి? ప్రతిన జెల్లించుకొనుటయే కర్తవ్యము.

అర్జు—ఏమిచేసినను నా సుతుండు రాఁడుగదా.

అనుబంధము 2

కృ—మరల విచారమా? గీతారహస్యము నెరింగిన నీవే యిట్లు జేలవై పోయినచో నిక తదితరులమాట చెప్పవలెనా? రమ్ము. పుత్రశోకజలధి నిర్మగ్నయైన సుభద్ర నూరడింపవలయు.

(నిష్క్రమింతురు)





పాండవవిజయము

చతుర్థాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : సైంధవుడు, సుయోధనుడు]

సైంధ—బావా! నన్ను జంపుటకై పార్థుండు ఘోరప్రతిజ్ఞఁ బూనె సంగ్రామమున నిరుపమ ప్రతాపశాలురు సమానముగనే పోరా డిరిగదా! అదియుంగాక నభిమన్యుని కౌరవయోధులందరును నెదుర్కొనిరే. అతడు నాయొకనినే వధింప బంతమూననేల?

ఉ. ఏనొకరుండనే తనకు నెగ్గొనరించితి నాఁటి పావరుం
బూనిననాడు ఫల్గునుడు పోరి వధించును కృపాదులిలా
కేసరి సంబరంబున గచేటికి నాకెట సోయె మొదన్
వాని ప్రతిజ్ఞ కడ్డువడువారె సురాసుర సిద్ధసాధ్యులున్

దుర్యో—సింధుపతీ! అకారణముగ నీవిట్లు భయపడుచుండనేల?

మ. మునునీ వెన్నితి విక్రమాఢ్యులని మమ్మున్ గొంచరన్ ద్రోణిపెం
పును హార్దిక్యబలంబు సౌబలుని రాధేయుని సోమద
త్తుని ధైర్యంబును శౌర్యమున్ గలుమహాదోర్దర్పముంగూర్చి నె
న్ననినీకెట్లగుజూడు మిట్టియుగలు న్వేయేలనీకిత్తురే.

నీవానవ్యనాటికి వెరవవలదు. చివ్యాచ్ఛందు చొరరాని యభేద్య వ్యూహంబు బన్నెదను. భయముడిగి యుండుము.

సైంధ—రాజా! నీ వెంత చెప్పినను నాగుండె కుదుటఁబడకున్నది.

దుర్యో—ఇంతకును నాచార్యుల దగ్గఱ నతఁడు పాశిక్షితుఁడై రణంబున మెలంగుచుండుటచే దేవతలు కొంచెమందినది అర్జునుఁడు నిన్నటి దినంబున ద్రోణాచార్యుల నతిక్రమించి, శ్రుతాయుధ ప్రముఖ మహారథికులం జంపె. ఉండుఁడు మిప్పుడయాతనిఁ బిలిపింతు, ఓరీ సేవకా!

భటు—చిత్తము దేవా!

దుర్యో—నీవు సత్వరము ద్రోణాచార్యుల నిటుఁ బిలిచికొని రమ్ము.

భటు—చిత్తము దేవా!

[ద్రోణాచార్యుఁడు ప్రవేశించును]

దుర్యో—(నమస్కరించి) ఆచార్యా! అయ్యాసనం బధిష్ఠింపుఁడు.

ద్రోణు—సుయోధన! నీవదనము విచారాక్రాంతమై యున్న దేల?

దుర్యో—ఆచార్యవర్యా!

చ. నిను నవలీలఁ దాఁటి ప్రజ నేలకుఁ గూలఁగఁ ద్రెవ్వుచున్న య
ర్జునుఁడలయక్కఁడైన పటుసూడవు పాండవపక్షపాతివో
మనమునఁగాన దుర్వ్యూహము మారినఁ గప్పరయుంగ బాముపై
యునికిఁ జుఱుంగవచ్చె నటులూరక గావరమిచ్చినాఁడవో.

చూడుము పార్థప్రతిజ్ఞ నాలకించి జయద్రథుండు భయకంపితుఁడై యున్నవాఁడు.

గీ. సైంధవుని కడ్డముగ నున్న రాజవ్రజంబు
పార్థుబాణకు వెలవెలఁబారఁజొచ్చె
నా త్రిఁబలుకు నామాటల కలుగకకట
బాపకుండంగ నాతని గావవయ్య.

ద్రోణు—సుయోధన! ధర్మరాజుం బట్టికొనుటకై యీవరకే ప్రతిన బూనియుంటిని. వృద్ధుండనగుట సంగరరంగంబున శీఘ్రగామినై మెలంగఁజాలను. గాండీవము నీవును శస్త్రవిద్యాకౌశలం

బున సమానులు. నీవాతని నెదుర్కొను మేను యుధిష్ఠిరు బట్టి
కొనుటలో నియుక్తుఁడనై యుందును.

దుర్యో—ఆచార్యా!

చ. సినుఁగృతవర్మ గెల్చి యుపనీచవర్గ వశరంబు నోర్చి పే
ర్చిన నరుసేనకాదు సురసేనలకు సురసేనయు నింద్రుఁడైనఁ దాకపే
ర్చునె యదికార్య తంత్రమునఁ జూచితయేని ఘనన్నియోగమున్
గొనకొని చేసెదన్ యశముఁ గొల్పెదనుండగఁ జూడుమియ్యెడన్.

ద్రోణు—రాజరాజా. అట్లధైర్యపడఁ జనదు. నేనునీకు మహామహిమా
పేతంబగు కవచం బిచ్చెద నిది తొల్లి దేవేంద్రుఁడంగిరసునకును
నాతనిచే బృహస్పతికిని బృహస్పతిచే నగ్నివైశ్యునకును, నగ్ని
వైశ్యునిచే నాకును నీయఁబడియె. దీనిం ధరించి యర్జును నెదు
ర్కొను మరండు. వినుండు పిగో రథనేమిధ్యానంబులు మిన్ను
ముట్టుచున్నవి, లెండు

(నిష్క్రమణ)

ద్వితీయరంగము

[ప్రవేశము : కృష్ణార్జునులు]

అర్జు—బావా, అచ్యుతా, ఏమిది, భానుఁడింక పశ్చిమాంబుధిఁ గ్రుంకు
చున్నాఁడు. ప్రవాహోద్ధతములగు వ్యూహసేన లడ్డంబుగా నుండుటచే
సైంధవుని జాడ గానరాకున్నది.

కృ—కిరీటీ, ఇందులకేనొక యుపాయము బూహించితిని. సూర్యాస్త
మయ మగునట్లు చేసెదను సింధుపతి యావలకు రాఁగా అతఁడు రాకు
న్నచో నీవు వితథశపథుండవగుదువు.

గీ. చక్రజాలము పైనఁగఁ జనదిఁక నినుఁడు ప
శ్చిమ ధరాధరంబు నేరఁబోవు
దీని కొకయుపాయ మేఁ గల్పించి వీఁడ
దానఁ జేసికొని దాఁగపడెఁడు.

నానుదర్శనచక్రముచే దిమిరవైరియగు సహస్కరునిం గప్పి పుచ్చినను మాయాతిమిరంబులంగని సైంధవుఁ డీవలికి వచ్చునంతని పతనిం దునిమి కృష్ణుఁడవుఁగన్నుఁ (చక్రముచే సూర్యునిఁగప్పి) యర్జునా, త్వరపడుము రవిగ్రుంకెను సంతసంబున, చేరెక్కి నిలుచుండి పడమటి దిశవంక జూచుచున్న యానీ ధనపతి యదిగో (సైంధవుని చూపును)

అర్జు—అచ్యుతా, గమనించితిని ఇదిగో యాశిరంబుచే దునుము
చున్నాఁడ (బాణంబుఁ బ్రయోగించి సైంధవ శిరముం దునుముచు)

కృ—అర్జునా! ఆతని శిరముబుల్ల నాకాశపథంబునఁ గొండొకవడి నిలు
పుము. నేనీ తిమిరంబు నంతరింపఁజేసెద (చక్రముపసంహరించి)
అడుగో సూర్యుం డెప్పటియట్లు మింట వెలుఁగొందుచున్నాఁడు.
చూడుమర్జునా, సైంధవుఁడు భాస్కరాస్తమయ మయ్యెనని
వెలికేతెంచుటచేఁ నీచేతఁ దునుమఁగనే భానుఁ డుదయిం
చుటయుఁ గౌరవుల కుపితాత్మతులఁ గావించినది.

అర్జు—అల్లదిగో, కౌరవయోధులు లేచి చనుచున్నారు మదియశరంబుల
నొవ్వఁజేసెదను (కొంతతడవుండి)

గీ. దనుజవైరి యొంటరిఁ జేసితివి నిలువంగ
వలయు సింధురాజాతల నట్టముపై

నెచటనైనఁ బడవైచు నేమిటి కివ్విధ
మాచరింపవలసె నయ్య! చెపుము.

కృ—అట్లయినఁ జెప్పెద నాలింపుము. సింధుదేశాధీశుఁడు వృద్ధక్షత్రుండు తపమాచరించుచున్నతఱి నాకాశవాణి "నీ కుమారుఁడగు సైంధవుని శిర మాతనిఁ జేముఁ జిక్కియున్నతఱి వధింపఁబడు" నని పలుక, నారాజర్షి "నాకుమారుని తల యెవనిచేనైన నవనిం బడఁ ద్రెంపఁబడునంతనే, యాహంతకుని శిరస్సు సహస్రశకలములగుఁగాక" యని శపించి యుండెను. అతఁడిప్పుడు శమంతకపంచక సమీపంబున నున్నవాఁడు కావున

క. ఈతల పుడమిం బడనీ
కాతని తొడమీఁద వైచు నది చూపని వి
ఖ్యాతంబగు పాశుపతము
చేతనయగుఁగాక యొంటఁ జెల్లును మఱునన్.

అర్జు—బావా! నీవు చెప్పిన చొప్పుననే చేయుదును.

(పాశుపతాస్త్రము విడుచును)

తెఱలో

ఓహో! ఆశ్చర్య మాశ్చర్యము. సింధుపతిశిరము తపోనియుక్తుండై యున్న వృద్ధక్షత్రుని దోసిలిం బడ నతండులికిపడి క్రిందఁ బడద్రోసె. ఆతనిన్ను వెంటనే సహస్రమైనది.

కృ—రమ్ము. యుధిష్ఠిరు కడకరుగుదము.

(నిష్క్రమింతురు)

ద్వితీయరంగము

[ప్రవేశము : దుర్యోధనుఁడు]

దుర్యో—సేవకా! ఆచార్యునిఁ దోడ్తెమ్ము.

సేవ—చిత్తము దేవా!

దుర్యో—అక్కటా!

ఉ. ద్రోణుఁడు కర్ణుఁడుం గృపుఁడు ద్రోణసుతుండును నేలవాని గీ
ర్వాణులకైననుం జెనయవచ్చునె యెవ్వరు నాజిఁగౌరవ
త్రాణపరాయణత్వమున దర్పము సూపఁగ నేమి చెల్లను
క్షీణపరాక్రముండగు కిరీటికి నిక్కువుటక్కువచ్చెనే.

[ద్రోణాచార్యుఁడు ప్రవేశించును]

దుర్యో—ఆచార్యవర్యా! నమస్కారము! కూర్చుండుఁడు.

ద్రోణ—(కూర్చుండి) రాజరాజ! నన్నుఁ బిలువనంపిన కెందములకో
మెఱుంగనగునా?

సీ. బల్లిదుఁడగు భీష్ముఁ బడఁద్రోచి సోదర
వర్గంబు డాసు ననర్గళముగఁ
గ్రాలెడు నేఁడు శిఖండి యింతకుమున్న
పొలిసె నేఁడక్షౌహిణులు కిరీటి
చేత సైంధవపాటు సిప్పఁజెట్టులు నాకు
జూసి యేమెఱింగి, కాంభోజవిభుఁడు
జలసంధుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ
గలుగు భూపతులు పెక్కండ్రు నేఁడు

సీ. గణనఁగాంచిరి వీరిలోకముల బహువైన
నొండెఁ బాంచాలబలమును బాండవులను
దండిమై తెగటార్చిన నొండెఁగాక
యెట్లు వాయు నాకిందఱ ఋణము సెపుమ.

ఐనను ఆచార్యోత్తమా!

క. నరుఁడనుగుబంటు గావునఁ
బోరిగొనఁ జాలవీవు సూతపుత్రుఁడు దాఁకిన మా
ర్తుర మార్కొని మొదునతనికి
వెఱవును గలిగలును లేవు వీఱుఁడగుటన్,

ద్రోణు — ఓయీ! రాజరాజ! ఈశంకావాక్యము లాడుటకేనా నన్ను పిలిపించినది? ఎంతమూఢమతివి! నాఁడు ద్రౌపది పుట్టంబులు నిండు సభలో నొలిపించితివి. మాయాద్యూతమున ధర్మజుని గెలిచితివి. ఇది యా యధర్మకార్యఫలంబని గ్రహింపఁజాలక నా సేనానాయకత్వఫలమని నిష్ఠురాలాపము లేల యాడెదవు?

చ. ననుమదిఁ దూటువోవు వచనంబుల నేటికి యిట్లు నొంప న
ర్జునిని జయింపరాదని పలుదోటులఁ జెప్పని దేవకోటికై
నను నవిజయ్యుభీష్ముఁ బ్రధనంబున నాఁడు నంపగొంరవుల్
మన రనితోఁచె నాకు నభిమానము గాచుటకై పెనంగెదన్.

నిక్కువముగా నీకీ యాజిని సాహాయ్య మొనరింప నేతెంచుట నాతప్పిదమే యగును. మొదటినుండియు నీవధర్మమార్గానువర్తివై యున్మో చరించుచుంటివి. నీకెట్లు జయముబ్బును!

ఉ. అన్నివిధంబులం బరిచితుండైనను నక్కటికంబు లేక వా
రిన్నిదినాలు కానలఁ జరింపఁగఁ బంచినఁ బోయివచ్చియు
య్యన్నయదమ్ములుం దమకు నయ్యవగింబెడి కానికి
ట్లన్నవారి మార్కొనుటకోర్చితి నే నొకబ్రాహ్మణుండనే!

కావున ధైర్యమూని సంగరమొనరింపుఁడు. కౌరవసైన్యంబును గలగుండువఱచుచున్న యీపాంచాలురఁ జంపక కవచము విడువను. ఇదే నాశపథము.

క. కావున మీసైన్యంబులు
నేవొసఁగక సంగరంబు సేయునటులుగా
నీవుత్సహించి నిజబా
హావిభవమునూపుకీర్తికనురూపముగాన్.

(నిష్క్రమణ)





పాండవవిజయము

పంచమాంకము

ప్రథమ రంగము.

[ప్రవేశము : ధర్మరాజు-సుందరకుఁడు]

ధర్మ—సుందరకా! సంగరరంగ వృత్తాంతమేమి?

సుంద—దేవా! సాత్యకి పాండవ సేనలతోఁ గౌరవ సైనికుల నుఱుమాడుచుండుట గాంచి క్రోధోన్మత్తుఁడై కర్ణుఁడు

మ. తలలుం జేతులుఁ గాళ్లుఁ గూలఁగ ధనువుల్ ధాత్రీస్థలిం బెక్కు చి
ట్టలుగాఁ బించి రథపతాకములు ఘోటశ్రేణులున్ వారణా
వలులుం జేస్పకఁ బైపైని దఱిమి దుర్వారైక దర్పోద్ధతిన్
జలముం జేవయుఁ జూపె నిర్భరభుజాసంరంభ రౌద్రంబుగన్.

రాధేయుని శౌర్యంబు విలోకించి అచ్యుతుం డర్జునుం జూచి యిట్టులనె.

గీ. ఇట్లు దఱిమెనేని యిప్పుడె యీతఁడు
ద్దిక్కువారి నెల్ల నొక్కమొత్తు
గాఁగఁ బిలుకుమార్చు గావున నెమ్మయి
నైనఁ బ్రతివిధాన మాచరింపు.

యదుభూషణుం డంత నాలోచించి పార్థుఁ గాంచి "భీమసుతుం డగు ఘటోత్కచుండు పెక్కుమాయలు తెలిసినవాఁ డగుటచే నాతఁ డొక్కఁడు మాత్రమే కర్ణు నెదిరింప సమర్థుం డతని రావించి రాధేయు

నెదుర్కొనుమని బోధింపు" మనియె అర్జునుఁడు వాసుదేవుని యాలో చనము చొప్పున హిడింబానందనుని పిలిపించి యాతనితో నిట్లు వచించె.

ఉ. పాండవ సైన్యముల్ చెదరి పాఱెడుఁ గర్ణునిచేత నొచ్చియు
ద్దండత నీదు శౌర్యమును దర్పము నేర్పడ నిల్వరింపుమా
తండని రాత్రి వీరుఁ గనుఁడాత్మజ వంద్రులకున్ జయంబు పు
ట్టుండఁ దొనర్పఁగఁ గాన్పు మహీరుహాఢికి నొక్కఁడె గల్గె మాతనిన్.

ఇట్లు చెప్పిన నంగీకరించి ఘటోత్కచుండు కర్ణుపైఁ గవిసె—

ధర్మ—తరువాత నేమిజరిగెను?

సుంద—తరువాత నో ప్రభూ! పాండవులమీఁదఁ బూర్వవైరమూని యున్న జటాసుర తనయుఁ డగు నలంబుసుండను కురుయోధుఁడు నవవైరోద్ధతుండై తెలిపి యుద్ధమునకు సంసిద్ధుఁడై, కర్ణునిం దాఁకిన హిడింబానందను నెదుర్కొనె నంత నయ్యిరువురకును భయంకరమగు రణంబు ప్రవర్తిల్లె. వాయుపౌత్రుండంత నరమ్ములం బనుపిఁబట్టి నేలం బడవైచి చిక్కొట్టి అలంబుసు నట్లు యమసదనంబున కనిపి ఘటోత్కచుండు కర్ణునిం దాఁకి యనేకములగు మాయలం గల్పించి నూతనమూనుని చిత్తము కర్తవ్య విమూఢ మొనర్చునంతలో రాధానందనుని శ్రేయువగు నలాయుధాసురుఁడే తెంచి హైడింబు నెదుర్కొని మడిసె. కర్ణుండంత జేయునదిలేక యింద్రదత్తంబైన శక్తిం బ్రయోగింప ఘటోత్కచుండు కోరగిలంబడి, నాలుక వెళ్ళబెట్టి, విగతాసుఁడై పరలోకమందె.

ధర్మ—అక్కటా, హైడింబ, నీమగణావార్తనాకర్ణించి భీమసేనుఁడెంత గాఁ గుందునో కదా, సుందరకా, తరువాత నేమిజరిగినది?

సుంద—తరువాత నో దేవా, విరాట్ద్రుపదులను ద్రౌపది మామలలో ముప్పొరును కుంభసంభవుని జొట్టుముట్టిన నతఁడు కుపితుండై

శా. చంచద్బాణపరంపరా ప్రహతులన్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిం
జెంజెంచించిన సింక నెన్నఁటికినిన్ భూరి బాహాబల
బంచుం గూరిమి పెంగి సోఁగుపిత్తుండై మత్స్యభూవల్లభుం
బాంచాలక్ష్మీశినాథునిం దాఁకెను దర్పస్ఫూర్తి శోభిల్లఁగన్

ధర్మ—అక్కటా, విరాట్ద్రుపదులారా మా కొఱకు మీ ప్రాణంబుల
నిమ్ముడుఁ గోల్పోవలసి వచ్చెను గా? తరువాత నేమి జరిగినది?

సుంద—తరువాతనో మహారాజా!

ఉ. భీముఁడు కర్ణుఁ గదిసి భీమగదాహతి సేనలం గాసిచు
ద్దామరదాసిపాతవవిధంబుల నిప్పులు గ్రక్కిన ట్లడరన్
భీమిని వాజులన్ రయమునం బెంపునఁ గర్ణుఁడు గూల్చె మార్గణ
స్తోమమునం గురుప్రవతతి మాద్యలకు భ్రమన బొసఁగన్

ధర్మ—తరువాత

సుంద—తరువాత నో మహారాజా ధనుర్విద్యాగురుండగు నాచార్యు
డును పార్థుఁడును గొదమసింగంబులం బోలె నొకరినొకరు
తాఁకిరి.

చ. వొరకొని దివ్యబాణములు ద్రోణుఁడు బల్విడినైంద్రమాదిగా
నరుపఁజేయు నాతఁడు మనంబునఁ గొంకక తత్తదస్త్రము
ల్వెరవున నేసి మోసి యఫలీకరణం బొనరించి పెద్దుఁడ
ద్వరశరజాలమున్ గురువిహారితమై యుడుగుంగ బొంచబోగిచ్చె

దేవా! ఎల్లరును పాండుఁడు కొడుకుల పుత్రులు ప్రభవించి కద
నమును నడపెసరి తలఁచిరి. అంతకుమున్ను సుయోధనునిచే
దూషింపఁబడి మనసు కనలియున్న గురుఁడు ప్రళయకాల
భానుగనియూచి తీవ్రముగ పెనఁగుచు మహామహిమో
పేతంబులను, మంత్రయుతంబులునగు నస్త్రంబుల ప్రయో
గింపఁగా,

మ. క్షితియుం బర్వతకోటియున్ వడఁకెనగ్ని చ్ఛాయలయ్యె దిశ
ల్పతురంభోనిధులుంగలంగె భయములోలంబయ్యె దేవవ్రజం
బతిసంక్షోభమునొందె శోకమొగిసైన్యద్వంద్వమున్ ద్రోణుఁడు
ద్ధతిబ్రహ్మాస్త్రము వారివైకోసియుతమంత్రస్ఫూర్తిసంధించినన్

ధర్మ—(ఆత్రముతో) సుందరకా, అనుజుఁడు పార్థుఁడప్పుడేమిచేసె ? కృష్ణుఁడు ప్రతివిధానమెఱిఁగింపలేదో?

సుంద—దేవా,

గీ. అంతరంగమునందొక యింతయేని
యలుకలేక తనర్చి బ్రహ్మాస్త్రమునను
వేఁడుకొను మరలించినవిధముఁదోఁచ
నద్భుతంబుగ వాగించె నర్జునుండు.

ఇత్తెఱంగున నిరువురును గెలుపోటములు లేక పోరుచున్నతరిని కర్ణుఁడర్జును నెదుర్కొనఁగ, ద్రోణుఁడు పాంచాలురపై గవిసె నాతని యద్భుత ప్రభావమునకు నోపక పాంచాలురు చీకాకుపడి యున్న తరిని భీమనకులసహదేవులు పార్థుని సమీపించి

గీ. కోలుమసఁగి గురుండు పాంచాల సేన
నేలకును గోలకును దెచ్చె నీవుగిడఁగి
కౌరవులఁబాఱు వరపు మేకలను మొన
నతనిఁ బరిమార్చెఁ జేకొని యబ్బలంబు

అందరును నపు డయ్యాచార్యునిఁ బొదివిరి ఆచార్యుని పరాక్రమ ముంగని మనవారెల్లరు నిశ్చేష్టులైకొంత దొక తనపు మిన్నకుండి యుల్లాతలపోసిరి

మ. కరులం గూల్చుచు దేవులన్ సంహరిన్ గర్జిల్లి ఘోటవ్యూలన్
కరులన్ నెత్తుటఁ దేల్చుచు దొవల నాకారూప ఖండంబులై

తోరగం జేయుచు, గుంభజుండు నిలచద్దోర్దండ చండాకృతిం
దేలలై చనుదెంచు నేవుమనలం దీర్పంగనోపుందుదిన్.

ధర్మ—కృష్ణార్జునులు విన్నరుండిరా సుందరకా?

సుంద—ప్రభూ! ద్రోణాచార్యుంపు బవరంబున మెఱంగిన చందంబుంగని వాసుదేవుడుం విస్మయవిస్ఫారిత నేత్రుండై యర్జునుం గని యేదియో యుపాయము నాలోచించుచుండెను.

సేవకు—(ప్రవేశించి) దేవా! శ్రీకృష్ణార్జునులు తమ్ముఁజూడ వేగముగ రణస్థలికి రాఁగోరిరి.

ధర్మ—కారణమేమై యుండును నరే ఇప్పుడే యాయుధధారణ మొనర్చి వచ్చుచున్నానని చెప్పుము. పొమ్ము. సుందరకా! నాతోఁగూడ రమ్ము.

(నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

(శ్రీకృష్ణార్జునులు [illegible] ప్రవేశించుచున్నారు)

కృష్ణ—అర్జునా, ఆచార్యు [illegible] తెలంగున సున్నవాఁడవు.

చ. అని మొనదేవరాత్ప్రులకై [illegible]
తన్నులకోక మా[illegible] సిప్పిన [illegible]
తెనయులఁ బాయుధం[illegible]
తపిఁ బంచమాత్మనమ్ము [illegible] గెల్వ[illegible].

అర్జు—నీవు చెప్పిన యుపాయము [illegible] నేనెట్లు [illegible] గురు గాని [illegible] కృతఘ్నుఁడనై [illegible] కాను.

కృ—నిన్ను పలుకుమంటినా! ఆచార్యుని రీతిం గాంచితివి కదా. నీవు చెప్పినను సరే లేకున్న నెవరిచేనైనం జెప్పించినను సరే అట్లు చెప్పింపకున్నచో నేడు సూర్యాస్తమయమునకు కాలేఁడు మన సైన్యమును మనలను గూడ కృతాంతమందిరమున కతిథులుగఁ బంపఁగలడు.

భీమ—అచ్యుతా, ఎవరు చెప్పను ఎవరు చెప్పుదురని సందియమంద నక్కఱలేదు. ఏమని పలికిన యాచార్యుం డస్త్రసన్యాసమొనరించునో తెలుపుము నీవు చెప్పిన చొప్పునఁ బలికెదను

కృ—బావా, [illegible] అశ్వత్థామ యను పేరుఁగల భద్రదంతావళము మడిసినది. నీవేగి యుగ్గురుండు వినునట్లు అశ్వత్థామ చచ్చె, నని బిగ్గరగ పలికిరమ్ము, అంతియ చాలును.

భీము—ఇదే పోయివచ్చెద.

(పోయి తిరిగివచ్చి)

బావా, అచ్యుతా, నీవుచెప్పినయట్లు పలికితిని. ఆచార్యుండు విచ్చుపడి, మరల రెట్టించిన కోపముతోఁ బాంచాలరథికుల నిరువది వేవురం జంపి సైన్యంబు నురుమాడఁజొచ్చె.

కృ—కట్టా, ఆచార్యుం డెట్లస్త్రసన్యాసము చేయఁగలడు

భీము—నా పలుకుల నాచార్యుం డనాదరము చేసి సత్యవాక్యాలకుండైన యగ్రజుఁడే యీ పలుకాడినచో నతఁడు చెప్పినవిన్న శస్త్రసన్న్యాసమొనరించును.

[ధర్మరాజు ప్రవేశించును]

కృ—యుధిష్ఠిరా, నీకొరకే [illegible] అల్లదిగో [illegible]

[illegible]

గీ. అచటి యీరీతి నవసంగ్రామమునను
ద్రోణుఁడు నేసి పట్టుచుఁ ద్రుంగిపోవ
యుండ నేరదు రణమునఁ బాండవులెవ్వ
రైన వినుము నాకుఁగాదు వధింపనయ్య.

ధర్మ—మనమిప్పుడేమి చేయఁగలము? మీరే పరశురామాంశుఁడై యుండు
వానిని నేనెదిరింపఁ గలాఁడను?

కృష్ణ—నీవు వానిని ఖచితముగ శౌర్య సంగ్రామమున మెప్పింపనక్కఱలేదు.
కొంచెము వాక్చాతుర్యమును జేయవలయును. అంతియే
చాలును.

ధర్మ—ఏమి? అనృతమాడుటచేఁ దే యోగ్యమునైనఁ జేయుదును.

కృష్ణ—మాకు కావలసిన దప్పుడదే నైయున్నది.

ధర్మ—అట్లయిననే నియ్యకొనఁజాలను.

కృష్ణ—నీయిష్టము వచ్చిన చొప్పున జేయుము. ఆచార్యుండప్రసహ్యు
డెదిరింపనిది మనకు విజయము సున్న అయినను సకల
ధర్మవేత్తవు నీకుఁ దెలియని ధర్మములు లేవుగదా! ప్రాణవిత్త
మానభంగ సమయములందు అనృతము పలికిన దోషములేదను
సూక్తి నెఱుంగవా, ధర్మరాజా!

క. మను నీతిశాస్త్రసార
సముచితముగఁ గాచికొను మానవ్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున సత్య[illegible] చెప్పినయనుమీ.

ధర్మ—హరహరా, వాసుదేవా, ఎంతమాటాడితివి. సూనృతవాక్ప
రిపాలకుఁడనని పేరందిన నేనాచార్యునితో నిట్లంటినేని,
ద్రోణాచార్యుని మేనఁ బ్రాణములు నిలుచునా? విశ్వసించి గురుని
యెదుట ననత్య మెట్లుపలుకుదును? నాకు రాజ్యముతో

నిరతిశయస్తుతోను. మహాశాపరులై యొనరించుచున్న యుద్యా లముఁ ముఖకాని గహనవానంబొనరింపఁ బోయెద మంతియే. తపోధనులగు ఋషులయుపదేశ వాక్యంబుల నాకర్ణించి ధన్యుల మగుదుము.

కృ—రాజ్యకాంక్ష లేనప్పుడీ యుద్ధమేల? మొట్టమొదటనే విరాగివై, సోదరసహితంబుగ మునిజనవానయోగ్యములైన కాననములఁ జరింపఁబోయినచో నిందఱు సైనికులు నీకొఱకై రణంబున బ్రుగ్గియుండరుగదా! బావా! ఇది ధర్మమై యుండవచ్చునేమందువు.

ధర్మ—ఏమైనను వరే, సత్యమే జయమని సత్యమే శుభమని నమ్మియున్న నే నసత్యముఁ బలికి బ్రహ్మహత్యాపాతక మొడిగట్టుకొందునా? సత్యవాక్యపరిపాలనమున కయ్యేగదా ద్వాదశవర్షములు విపిన వాస మొనరించినది? రాజ్యమును విడనాడినది? వలయుచో నేనేగి యాచార్యునితోఁ శాంతింపు మీ శౌర్యపరాక్రమముల కోపఁజాలకున్నార మని ప్రార్థింతు.

కృ—పాండవాగ్రజా! అట్లునీవు ప్రార్థించుటకు నతఁడు శాంతించుటకు భీష్ముఁ డనుకొంటివా? నీయెడ వాత్సల్యముండుటంజేసి భీష్ముఁ డానాఁడు శిఖండిం బెట్టుకొని యుద్ధము చేయుమని చెప్పెం గాని ద్రోణుం డట్టివాఁడు కాఁడు. దుర్యోధనుని కడం జేసిన ప్రతిజ్ఞను బట్టియైన నాచార్యుని హృదయమును గ్రహింపఁ జాలవా? అతఁడు సత్యబద్ధుఁడై బంతమూని యున్నతఱి నీ వప్పటి కేగినచో నీకుఁ జెప్పఁగలఁడా? స్వార్థత్యాగముగ గావింపఁ బడిపరాధను సంపదమున నుంచును. రాజకార్యము నాపాదింపఁ జాలకపోవుటచే, అతఁ డాచార్యునితో నిన్ను వధింపుమనియే చెప్పియుండును గాని యుండుమనఁ దనకు

ముప్పు వాటిల్లునని భయపడి, మాటల నీతో బూటకమాడి మరి వంచించుచు సత్పురుషుల శాసనావాసము ప్రాప్తింపఁ జేయఁ దలఁచి యున్నాడు

ధర్మ—ఏమైనను సరే నేననృతమాడువాఁడను గాను.

కృ—ఆలోచించుకొనుము. ఒకవంక బంధునాశము సైన్యనాశనము. సహోదర నాశనము. మఱొకవంక రణంబున విజయము లభించినచో రాజ్యప్రాప్తి ఆలోచించుకొనుము.

భీమ—మరియొకమారు నేనేగి ప్రయత్నించెదను (వెడలును)

(తెరలో)

ఓరోరి! అసత్యప్రలాపీ! భీమసేన! నీ యసత్యాలాపముల నేను లెక్కసేయువాఁడ గాను.

కృ—ఓహో! ప్రమాదము! ద్రోణాచార్యుం డింపులకుఁ గనలినచో సకలము గుటపర్యాయి యాగ్రహానలమునఁ బడి మ్రగ్గిపోఁగలము.

ధర్మ—అక్కటా! నాకెంతటి సంకటస్థ సంప్రాప్తమైనది! ఏమిచేయుట కును దోఁపకున్నది.

కృ—ధర్మనిరూఢవు నీవొకసారి యిట్టి యనృతము వచించినను ఆచార్యుం డస్త్రసన్న్యాస మొనరించునే కాని ప్రాణత్యాగ మొనర్పఁడు

ధర్మ—అయ్యయ్యో! ఏమి చేయుదును, కృష్ణా! ఇదంతయు నీవాడించు చున్న కపటనాటకము కాని యన్యము కాదు.

(పోవును)

అర్జు—అగ్రజుఁడేమి చేయఁదలంచెను?

కృ—ఏమో.

(తెరలో)

ధర్మరాజు, 'అశ్వత్థామ చచ్చె' నని చెప్పుటచే ద్రోణాచార్యుఁ డస్త్రసన్యాస మొనరించి, బ్రహ్మధ్యానము నొంది

కృ—గురుఁడు ప్రాణముల బాసెనట.

[ధర్మరాజు ప్రవేశించును]

ధర్మ—భట్టా! ధనుర్విద్యాకౌశల! ద్రోణాచార్య! బాల్యమునుండియు మమ్మెన్ని యుపాయములఁ బోషించితివి తుదకుఁ బాండవాన్వయ మనృతాలాపనకు హత మయ్యెగదా!

సుంద—(ప్రవేశించి) దేవా! ఆచార్యుఁడు తిరంబుగ రథంబునఁ గూర్చుండి యోగనిష్ఠం దవిలియున్న సమయంబున ధృష్టద్యుమ్నుఁడేగి తననిశితకరవాలంబున గురుని శిరంబు ఖండించి, క్రిందఁబడవైచె.

అర్జు—ఏమీ? ధృష్టద్యుమ్నుఁడు గురుని పరాభవించెనుగా!

ధర్మ—అక్కటా ఎంతపని జరిగినది? దీనివలన నేమి ప్రమాదము సంభవించునోగదా!

కృ—ఏమి ప్రమాదమును సంభవింపనుకాని మృతకళేబరమును ఖండించిన ధృష్టద్యుమ్నుని దేటిపరాక్రమము? రండు శిబిరమున కరిగి మఱల యిపుడే వత్తము. ఆచార్యమరణ కారణంబున కౌరవసైన్యంబులు నిశ్చేష్టతనంది యున్నవిగదా! వారేమి యోచింతురో చూతము.

(నిష్క్రమణ)

ద్వితీయరంగము

[దుర్యోధనుఁడు, కర్ణాదులు, అశ్వత్థామ]

అశ్వ—రాజరాజ! నీవదనం బశ్రుల నిరుత్సాహము సూచించుచున్నది.

దుర్యో—(తనలో) అశ్వత్థామ కేమని చెప్పుదును? తండ్రి మరణవార్త నాలకించి యితఁ డెంతగా కుందునోగదా, నాకు నోరాడకున్నది. (ప్రకాశముగా) ద్రోణనందనా! ఏమని వచింతును? భారద్వాజా, మదీయఖేదకారణము నాచార్యపుత్రుని కెట్లైన యెఱింగింపను.

కర్ణ—ఆచార్యనందన, (ఊరకుండును)

అశ్వ—మీవర్తనము నాహృదయమున సందియములఁ బాదొనఁగుచున్నది.

గీ. బలము లేదియేమి నలుగడఁ బాఱిపోచ్చె
కర్ణకృపముఖ్యు లేటికిఁ గలఁగిరేల
మొగము వసివాల నివుడు మిన్నవోతె
నిలువరింపంగఁ దగినయీ నిలువు లేవ.

కర్ణ—రణంబున నుప్పతిలిన విషాదసంఘటనము నెఱింగించుచుంటి నాలింపుము.

సీ. పాంచాలపాండవ ప్రముఖ సైన్యంబుల
ద్రోణుండు బలువిడి ద్రుంచుచుండ
నుక్కఱిపాండవులొక్క చోటికివచ్చి
నిలువరింపఁగలేక తలఁకటయును
నాఁడు తనూజుఁ డశ్వత్థామ చచ్చెఁ జా
వ్వాని కుంభజునితోడ నాడుటయును

నమ్మాటఁ గొనక ధర్మాత్మజునవ్యా ర్త
యాచార్యుఁ డేర్పడ నడుగుటయును

గీ. భీముచేత నశ్వత్థామ నామగజము
మున్ను చచ్చుట కతమున నన్నరాధి
పతియు నది నెపముగ నట్లు పలుకఁ జాల
నడలియతఁ డాయుధంబులు విడుచుటయును.

కం. గురుఁడవుల యోగనిష్ఠం
దిరమైయుండంగ వచ్చి ధృష్టద్యుమ్నుం
డగదముమీఁద కరిగి త
చ్ఛిరోజములు పట్టికొని యసిం దునుముటయున్.

అశ్వ—హా జనక! అలంబునఁ బ్రచండ మార్తాండుఁడవై వెలుగొందిన
నీవు తుదకు దుర్మరణము పాలైతివా!

దుర్యో—ఆచార్యమరణము మమ్ముం బరవిషాదవేదనా విదళితమా
నసులం గావించినది.

అశ్వ—రాజరాజ!

ఉ. చాపము లేని యొందున నిఁ జచ్చుట యొప్పదె యుద్ధలోకమం
భావితు నమ్మహాత్ముఁ దలనట్టి నొకం [illegible] పాండవ మూలుడట
మ్మైనవడిఁ దాఁకి చిత్తమున శౌర్యమొనర్పఁ [illegible] రాడు [illegible]
కేవినమన్నిఁగ పాండవుఁడే [illegible] [illegible] పెట్టునె?

మరియు సుయోధన

క. నా దివ్యాస్త్రంబులు పా
ంచాదర్పము నిఁకఁ [illegible] [illegible]
దాదిత్యమాలి పగలును
చే దైన్యముఁ బొం [illegible] [illegible].

తండ్రీ, నీ మరణమునకే నేను ప్రతిక్రియ జన్మించితినా

గీ. పుత్రుఁ గనుట యెల్లశత్రునిచేఁ దల
వట్టి లాగి దునుమ బడుటకె య్యె
నస్త్రగురుని కింకనన నేమిగలదు నా
యిచ్చపాన కాంచ వేంద్ర! గనుము!

దుర్యోధనా! రణంబును మాని మీర లిట్టి విధంబున విచారాక్రాంత వదనులై కూర్చుండఁ దగదు. రండు! రణమొనరింపుడు, నా జనకుని మరణమునకు కారణభూతులైన ధృష్టద్యుమ్నుని యుధిష్ఠిరునిఁ గూడ కసిమసంగెద. నాప్రతిన నాకర్ణింపుము.

మ. హరియుం బాండవులున్ మదీయ పటుబాహాళిక్ దివ్యాస్త్ర సం
స్ఫుర సంతాపపరీతులై మొనగ ఘోరస్ఫారపంక్తిఁ దత్
తురగస్యందన వారణప్రకరంబుల్ ప్రాంగణిం బద్మంభింపఁ బెద
స్ఫుర సంఘంబులు వచ్చి యుద్ధమునకిన స్ఫుటాకార దర్పోద్ధతిన్.

అదియుంగాక నాకు జనకుండు ప్రసాదించిన యమోఘాస్త్రంబగు నారాయణాస్త్రంబుం బ్రయోగించి, నాకు వశ్యంగిన మొనరుచు సేనల బ్రోత్సాహించి సంగరంబున కుపక్రమించెదను. నాశౌర్యప్రతాపములఁ జూతువుగాక

దుర్యో—ఆచార్యతనూభవ! అనుగ్రహింపఁబడితిని. సేనవే సైనికులఁ బ్రోత్సహింతును.

(నిష్క్రమింతురు)

చతుర్థరంగము

(రణరంగమున పాండవులు ప్రవేశింతురు)

ధర్మ—పార్థా! ఆచార్య మహాపరాక్రమంబున ఉల్లసిల్లు కౌరవ సైన్యము లీక్రింద విజృంభించుచున్నదేటి? ఆశ్చర్యమాశ్చర్యము.

క. ఇలయును నింగియు నద్రువం
జెలఁగె మహారవము వారిసేసల గురుచా
పలుక నోసర్చిన నర్కజు
బలరిపుఁ డేతెంచి తోడుపడినఁడ చినోకో.

అర్జు—అగ్రజా!

గీ. స్వశిష్యుఁడైన యాచార్యుఁ జంపిన
నవ్వరొక్కవారి కివ్విధంబు
బలిమిఁ గలుగఁ జేసి రలుకమైననుచు నం
దియును పడగనేల తెలిఁజుపనునుము.

చ. జనకు నధర్మవృత్తిమెయిఁ జంపుటకై కలవట్టి నొక్కరుం
డనవిని రిత్తవోవున మహాద్భుత శౌర్యమునస్త్రవీర్యముక్
మనము జగంబుఁ గన్న యతిమానుషవిక్రమశాలి వీని నె
వ్వని కెదురంగ రానటుఁగ ప్రాలిన ద్రోణసుతుండు భూవరా!

ఇంతకును నీ పలుకులు విశ్వసింపఁదగినవా! యాచార్యుఁడు

గీ. అనఘ! నిన్ను శిష్యుఁడును ధార్మికుండును స
త్యవ్రతుండు నని మహాదరమున
నడిగె నీవు ధర్మహానికి నోర్చిన
గురుఁడు నిశ్చయించెఁ గొడుకు చావు

రాజ్యకాంక్షాపరులమై యిట్లొనర్చితిమి గాని, యగ్రజా!

క. చలమునఁ గొనియిట్లు వధయగ
వలయునె రాజ్యంబు దీనవచ్చిన కలిమిం
గలుగునె పెంపుం జేయను
వెలిమొత్తిమి లోకమునకు వేయును నేలా?

అదియునుగాక మనకీమొదట [illegible] గూర్చి ఆచార్యనందనుని కోపాగ్నిరగులుకొల్పియుంటిమి.

మ. వలదిక్లేలని యేను జేరెలుగునన్ వారించుచున్ బాలుగాఁ
దలయుక్లేటికిఁ బట్టి త్రవ్వనడిగెన్ ధర్మప్రకాశం బెదన్
దలపం డాగ్రహవృత్తిఁ బార్షతుఁడు దద్దైన్యంబునం గ్రోధ వి
హ్వాలుఁడై యాతనిపై వధింపఁదలఁచి యశ్వత్థామ సైరించునే.

మూర్తీభవించిన క్రోధానలంబు చండంబునం జనుదెంచు నాచార్యపుత్రుని నీవుగాని, నేను గాని వారింపఁ గలమా? ధృష్టద్యుమ్నుం గావగలమా?

భీమ—అర్జునా! ఏమిది? ఊరక విజృంభించెదవు? విరాగివలె తాపసివలె పలుకుచుంటివే?

చ. అడవులనుండఁ దాపసుల యట్టులు వల్కదు రాజనీతి యి
ట్లాడఁబడి చేయవచ్చు వధకొల్లమి యొప్పని ధర్మనిష్ఠ యొ
క్కడఁగల దానవీన్ ద్రుపదకన్యక పాటున కీట్టి వెన్నియుం
గడుకొని చేసినన్ మనలఁ గల్మష మొందగ నేరదర్జునా.

అదియుఁ గాక నీయుత్త్రికోలు పలుకుల కిదియ తగినయదనని తలంచితివి కాఁబోలు. చాలుచా లూరకుండుము.

గి. అరులు మనమీఁద నురువడి నడుగుదేర
నేను సిడిముడిపడుచుండ నిట్టులనుట
యొప్ప దురిసినపుండుల నుప్పువెట్టి
నరయ దీనికినిన్ను నేమందు పార్థ

కౌరవ వీరుల బలాబలంబులు గాను గొంతవట్టు తెలియను చూడుము. మరియు గదాదండమున వారి నెల్లశిక్షించెదనో,

అర్జు—ధృష్టద్యుమ్నా! ఎంతవని చేసితివి?

ధృష్ట—కిరీటీ!

చ. వెరవును లావులేని ప్రజవేయువిధంబుల దివ్యబాణ వి
స్ఫురణముమాపి చూపిపొరివుచ్చి మహోగ్రత ధార్మికుండె యా

గ్గురు దరిగాక యొసఁగి సూర్యుఁగఁ బుట్టినవాఁడ వింత వ
ట్టరయక నన్ను నిట్లు నిరసాడుట పాడియె నీకు మానవీ.

క. పితృఘాతుకుఁడగు భగదత్తునిఁ
బితామహుండైన వృద్ధభీష్ముని నీవు
ధృతిఁ జంపుట పుణ్యంబే
ప్రతివీరునిఁ జంపుటేల పాపంబయ్యెన్?

సాత్యకి—పాపమా యని యడుగుచున్నావా? యుధిష్ఠిరు నెదుటనుంటివి గాన బ్రతికిపోయితివి. లేకున్నచో నీనాలుక వేయిచీలికలుగా నొనరించియుండనా? శవమగు ద్రోణుని శిరమును ఖండించిన నీ బ్రతుకేల కాల్పనా? భీష్ముని జంపిన శిఖండియు నీవును శౌర్య ప్రతాపములు సమానులు. ఈ యకార్యమున భవదన్వయ ప్రఖ్యాతి గంగపాలైనది. మహాపాపాత్ముఁడవు.

ధృష్ట—సాత్యకీ! నన్ను మహాపాపాత్ముఁడవని యధిక్షేపించుచుంటివి. నీవు మహావీరుఁడవు కాఁబోలును.

క. సైరించిన నెఱుఁగవు నీ
చారిత్రముఁ దలఁప నన్యకృత్తకరున్
భూరిశ్రవుఁ జంపితిది యు
వీరవ్రతనియమమె వివేకవిహీనా!

గీ. అతఁడు నీఱొమ్ము ద్రొక్కిన యపుడు శోకఁ
జేయఁజాలవ యగ్గురు సాయకములఁ
బాండవానీకములువిచ్చిపాఱ నెన్ని
మొదల మార్కొంటివాతని నెఱుఁగవట్లు.

సాత్యకి—నీయవాచ్యంబులికఁ గట్టిపెట్టుము.

కృ—రామాయణమునఁ బిడుకలవేటవలె నొకమూల నశ్వత్థామ
 మహా ప్రతాపంబున నేతెంచుచుండ మీరలీ వాగ్వాదమునఁ
 బాల్గొననేల ?

(తెరలో ఓ పాండవసేనలారా ! అశ్వత్థామ నారాయణాస్త్రముఁ
 బ్రయోగించె మీమీ ప్రాణంబుల రక్షించుకొనుఁడు)

ధర్మ—ఓహో, ఏమి యీ మాటలు ! నారాయణాస్త్ర ప్రభావమేనా ?
 ఎంతముప్పు వాటిల్లినది ?

మ. ధరణీచక్రము దిర్దిరం దిరుగ మార్తాండుండు గుంభీభవ
 త్కిరణుండయ్యె దిశావితానము వశంకింపన్ మిన్నుదొర్చెన్
 ధరనంతానయు గోళ్లగ్రక్కెడు తెసుప్రజ్వాలలంబులై యుండెను
 ల్వొరలంగట్టి దిగాంత భిత్తిగుములుగ్రల్మోసెన్ మహోదగ్రతన్.

 ఓ సాత్యకి ధృష్టద్యుమ్నాది యోధులారా !

సీ. ఆసభఁ బాంచాలి యాసిగ్గుఁగాని నాఁడే
 కుపితుఁడై యుండెఁగాని కౌంతేయుఁ గూరి
 కోపి ఘాటు నభిమన్యుఁ గూల్చి యంపుకవడి
 దాఁగిన నర్జునుఁ డొక్కరొ గొప్పు
 ననువగ మునలనాఁటికి ద్రోణుఁ జంపె
 నీరాఁగెనశ్వత్థ మిట్టి ధర్మ
 పరుఁడైన కలశసంభవుని నగిదచ్చు
 టుచితంబె యీ వచ్చు నుజ్వలాగ్ని

గీ. వలసికరిగెద మీరెల్ల మీ మహాత్ములును
 శాతిపాండెక్కడేని నస్వార్థ కోర్కి
 యంత నఫలతఁ జెందెడు నన్నుఁ దుంచు
 నెట్లుఁ దనకుఁ దోచిండెఁ దానట్లు సేయు.

కృ—(బిగ్గరగ) ఓసైనికులారా! భీతిలకుఁడు అశ్వత్థామ ప్రయోగించిన యీనారాయణాస్త్ర బలం సంహారవిధానముఁ దెల్పుచున్నాను వినుఁడు మీరా వాహనములు దిగి హస్తములై యుగదంబులు డిగ్గి నమస్కరింపుఁడు

అందరు—(నమస్కరింతురు)

భీము—ఓసైనికులారా! శస్త్రసన్న్యాసం బొనరించి పిఱికిపందలై శత్రుంబాణంబున కంజలిఘటించుచు ఓటిపోదుమా!

చ. వినకుఁడు వాహనంబులను గడిచి యనుగంటి గొంపబోవరా
రుగడఁకి దక్కి పెట్టకుఁడు రూపజనాయుధ గుబ్బలీ మహాస్త్రశ
క్తి గులుతు గోత్రభిత్కులిశ ప్రకరం బులవె భవంబు భూ
రిగద విహారభంగియు నరిప్రకరంబులు చిచ్చ్వలీ యనఁగన్

కృ—అర్జునా! నారాయణాస్త్రాగ్ని జ్వాలలు భీమసేనుం జుట్టుకొట్టనవి రమ్ము. నారాయణాస్త్రముఁ బ్రతిఘటించెదము. వృకోదరా! రమ్ము! రథమునుండి క్రిందికిదిగుము

గీ. ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమై ప్రతిఘటింప
నెవ్వరికి రామిఁజేసి నాకేమి శక్య
మైన యూరక యుండుదు మయ్య్లా వాడ
దుడుకు నాబుద్ధివిని డిగనురుకు తేరు.

భీము—(రథమునుండి యురుకును)

కృ—వాయునందనా! రమ్ము! ధర్మజా! సంధ్యాతి మిరములు జగము నావరించుకొనఁజొచ్చినవి. శిబిరంబున కరుగుదము రండు!

(అందరు నిష్క్రమింతురు)

శ్రీ

పాండవవిజయము

షష్ఠాంకము

ప్రథమరంగము

[ప్రవేశము : దుర్యోధనుండు అశ్వత్థామ మున్నగువారు]

దుర్యో—ఆచార్యపుత్ర ! యీజనకుండు మరణించినందున సేనకుం దగిన నాయకుండు లేని లోపము వాటిల్లె నిప్పుడేరిని సేనానాయకుం జేయుదునా యని చిత్తము సందేహాక్రాంతమగుచున్నది.

అశ్వ—సుయోధనా !

చ. తలఁపఁగ నద్దురంబులను దావటమై పెనుపొందు సజ్జ్వలా
స్త్రములు ననిర్గళప్రచేతరము దోపఁగ నిడగు తోంటి శౌర్యముం
దలఁచిన నిర్వికారమున విత్తలంబుగ దేవతలు త్రోచుపాటునం
గలిగెను గాక యంతన్ని రథిక్షపణంబులో దలపోయనల్పుతే.

లేదా కర్ణుండు ! భుజబలవిక్రమ సంపన్నుండు,

క. మనమున బలశౌర్యఘనుఁ గ
ర్ణుని సేనాధిపునిఁ జేసి నూలోచించిరిము
ర్జన మొనరించిన మిలిసియాం
దనూనతం బొప్పు నద్దుణావలియు నృపా.

క. వై వస్త్రతు చందంబున
నేపిలుండు నిద్రాబలంబు నెల్ల హింసం
గావలెఁ బెద్దిది వక్రతరశ
నేంవైభవ వరమహిమ కలిమిన రేంద్రా.

దుర్యో—ఆచార్య నందన! నీపలుకులు సమంజసములు. (కర్ణుం జూచి) మిత్రమా! అంగరాజా! ఆచార్యనందనుని వాక్యముల నాలకించితివిగదా!

శా. నీవిక్రాంతియు నాపయింగల యతిస్నేహంబుఁ బ్రఖ్యాతముల్
గావే భీష్ముఁడు ద్రోణుఁడుం దెగుట నీకౌరవ్య సైన్యంబులం
గావంగాఁ దగు నీకు వారలయుపేక్షం గాక యున్నాళ్ళ తే
లావై రంబఱఁగింప నీవు మునలీలన్ గెల్తు కౌంతేయులన్.

కర్ణ! నీవు ప్రాజ్ఞుఁడవు రణధర్మకోవిదుఁడవు. నాయొనఁగఁబోవు సర్వసైన్యాధిపత్యంబు గైకొని నాదగు నాకాంక్షము,

కర్ణు—రాజరాజ! ఇట్టి రాజ్యాచరణంబున నీకు నాపైఁ గల యభిమానము తెల్లమగుచున్నది.

మ. వినుమిచ్చిన బాసయే మరతునే పేరంబు బాహాబలం
బును ధైర్యంబును శస్త్రవీర్యమును నీభూలోకసంచారు లె
ల్లను గీర్తింపఁగఁ బాండవాగ్రజుల నుద్గోలంబుగా మర్దింతు నీ
వనుమానింపక నిల్చి చూడుము మహనీయంబైన సంగ్రామమున్.

నా ప్రతిన నాలకింపుము. భీష్మద్రోణుల ప్రతిజ్ఞలంబోలె నా ప్రతిన రిత్తబోవునది కాదు.

గీ. బంధుమిత్రయుతంబుగఁ బాండుపుత్రు
మాపి యేనిత్తు నీకు సామ్రాజ్యలక్ష్మి
ధాత్రిఁ బాలింపుము సుస్థితిఁ బుత్రపౌత్ర
గాథ భోగార్హ్య మగునట్లుగాఁ గనఘ.

మున్ను విశ్వకర్మ దేవేంద్రుని కొఱకు గ్రహించిన విజయబాణమును నాకు భార్గవరాముఁ డనుగ్రహించి యున్నాఁడు. నితాంత కీర్తియుని యూ పఠుంగవే.

ఉ. అమహానియా చాపమున నర్జును దర్పమడంచి నేఁడు సం
గ్రామము నుజ్జగించెద నకుంఠిత సుస్థితిఁగల్గ మేటినై
భూమినమర్త్యదం గొనుము భూవర నీదగు పుత్రపౌత్రులన్
శ్రీమహిమన్ సమస్త జన సేవ్యమహోన్నతిఁ బొందునట్లుగన్

ఆచాపమేగాక పెక్కు అస్త్రములున్నవి. కాని విజయునకు నేనన్నింట సమానుఁడనైనను, భువనరక్షకుఁడైన శ్రీకృష్ణుఁడాతనికి సారథియగుటం జేసి, యర్జునుఁడు శత్రువులకు దుర్నిరీక్ష్యుండై వెలుఁగుచున్నాఁడు. కృష్ణునిం బోలిన సమర్థుఁడగు సారథియున్నచో నర్జును నొక్క త్రుటిలో రూపుమాపుదును అట్టిచోదకుఁడు మనలో నొక్క మద్రపతితక్క యన్యుఁడు లేఁడు.

గీ. భండనము నేర్పు మెయిఁ గృష్ణుపాటియనఁగ
మహిఁ బొగడ్తకు నెక్కిన మద్రనాథు
నాకు సారథిగాగ నొనర్పవలయు
గెలుతునట్లయిన నన్నరు నలవు మిఱయ.

దుర్యో—అదెంతపని! ఓరీ సేవకా!

సేవ—(ప్రవేశించి) చిత్తము దేవా!

దుర్యో—మద్రేశ్వరుండగు శల్యు నొకపరి యిటకుఁ దోడ్తెమ్ము.

సేవ—చిత్తము.

(నిష్క్రమించును)

[శల్యుఁడు ప్రవేశించును]

దుర్యో—మద్రేశ్వరా! అయ్యాసనం బలంకరింపుఁడు.

శల్యు—(కూర్చుండి) రాజరాజ! నన్నుం బిలిపించిన కార్యం బెయ్యది?

దుర్యో — మద్రేశ్వరా! ద్రోణాచార్యుల యనంతరము కర్ణుని సేనాపతిం
జేసితి. అర్జునుని సేయుటకు నితనికిం దగిన సారథి లేఁడు, రణంబున
జయము గలుగుట అర్జునుని సిద్ధించుట సందేహాస్పదమై
యున్నది. కావున

క. శ్రీమద్విపరీమద్యుతసార
థ్య మిచ్చితిఁ జేయుము ... కర్ణునకున్ సారథి
యనమొప్పగనది సత్యము గనుము
దనయ్య క్రియన్ దయ్య సెక్కి యుదాత్తుండవగన్.

శల్యు — (కోపముతో) రాజరాజా! నన్నింత హీనునిఁగఁ జూచితివి?

సీ. నను నింతసేయుచుఁ బలికెఁ బలుకఁగనీకు
బహుని భూవర సత్కార్య విధము
లెఱుంగవె శూద్రులకేనాఁటి బవిత్ర
సేసిన యజ్ఞాధిపతుఁడు కావ
రాజులు సూతజాంఘ్రేయుఁ దోరఁ జేసి
కొనఁ యోను సారథ్యమునకుఁ బోరఁగ
నా నీతిని బలశాలిఁగా దలఁచెదు
నాకంటె కర్ణుఁడు బల్మింయుగలఁడె

గీ. పగలలోన నోటికి వాక్యము మెట్టునాఁ
డైన నమయుఁ జూచి యనుమానించే
సత్త్వభంగి సాధ్యంబగుఁ దరహాయి
గాని నతఁడు గ్రుక్కోటిచెల్ల.

దు. సరసరి! చూడనే తెలియునా దగు బాహుబల సత్యాగమున్ని
నరయుడు వల్మీకే నొఁటి కర్ణుఁ సారథ్యమ్ రథిత్వ్వ మి
స్ఫురణయుఁ ... ... రాజంపు రాజకోటేయమున్
దొరఁగ ... ... సాత్తుంటి ఘనకష్టము బలిమిం గొనన్.

దుర్యో—మద్రపతీ ! ఎంతపలుకు పలికి వచింతువు ? కర్ణసారథ్యము చేయించి నిన్ను నీచపరచుట నాయభిమతి మనుకొంటివా ? నీశౌర్యప్రతాపములు తెలియకనా ? శత్రుహృదయశల్యంబవై శల్యనామధేయము సార్థకము నొనరించుకొన్నది నెఱుఁగనా ? గణకౌశలంబున నర్జునునకు గర్ణునకు అన్యోన్యసామ్యము కనుగొని తేరునడపించుటలోఁ గృష్ణునికంటె యధిక నేర్పు మహాంగులు ఘనుఁడవని యెఱింగియున్నవాడనగుట చేతనే నీసారథ్యము అర్జునావజయమునకును గర్ణవిజయమునకును హేతుభూతమగునని తలంచి యిట్లు ప్రార్థించితిని.

శల్య—(ఆలోచించి) రాజరాజ !

క. నను గృష్ణుకంటె నధికుం
డని యిమ్మనుజేంద్రకోటి యర్థిం బలుకం
గొనియాడితి విమలయశో
ఘనుఁడగు కర్ణునకు రథముఁ గడపెదఁ దానిం

కాని,

క. వీనులకుం బ్రియమౌనే
దైనను జెప్పుదు హితంబుగా గార్యంబుల్
దానికి నొప్పగవలయును
గాని యలుకవలదు నీకుఁ గర్ణునకధిపా

కర్ణ—అనుగ్రహింపఁబడితిని. మద్రేశ్వరా ! నాతో కలిసినచో, పార్థుని కడతేర్చుట నాకు సాధ్యమగును.

శల్య—

గీ. శత్రుతేరైన నడపంగఁ జాలుదానిఁ
నెఱవు చెప్పుదు రథికసేనాగ్రణీని

కృష్ణసారథ్యమున నడచు క్రీడిగెలువఁ
దలచు నీకేమగడపుటఁ దగురథంబు.
రమ్ము రణరంగమున కరుగుదము

(నిష్క్రమణ)

ద్వితీయరంగము

[శల్యుఁడు—కర్ణుడు రణరంగమున ప్రవేశింతురు]

కర్ణు—మద్రేశ్వర! నామనఃకృత్స్నమువలన నీవు సారథివైతివి. నాకిపుడు మహానందముగ నున్నది. నా శౌర్యప్రతాపముల నీవే చూతువుగాక !!

శా. నారాచాదిమహోగ్రబాణపటలీ నానావిధోల్లాసముల్
సైరింపన్ ధృతిలేక పాండుతనయుల్ సంభ్రాంతి నొందంగ వి
స్ఫారంబై ఖచరవ్రజంబు వొగడన్ మెచ్చంగ నీచూడ్కికిన్ దు
ర్వారోద్యత నేఁడు చూపెద భుజావష్టంభ సంరంభినై.

శల్యు—కర్ణా!

చ. సరసిజనాభుఁ న్ రథగణంబులు గూలఁగ భీముసల్లన
త్పరిఘమునన్ గజవ్రజము భగ్నము గాఁ బెలితమ్ములన్ యుధి
ష్ఠిరుఁడును దాఁకి నంజలము మించి దొరల్ గలఁగంగఁ జూచియుం
దిరమయి నీవు నాకకటఁ దెచ్చిన మాటగదా వినందగున్.

కర్ణు—మద్రేశ్వరా! వేయు నేల? నాశపథము పాలింపుము,

ఉ. వారల నీ కవీరుల ససాధ్యులఁ గీటడఁగించి పంచ్యరన్
సారలయొల్లయొందు ననిపాండ్యులనంచను మేదినీశులం

కోరవధించి రౌద్రమునఁబొంగి క్రమాగత మృత్యుసౌఖ్యనాఁ
గారణకేళికిం గడఁగు గాండివి నీవనుదిర్చి సోమార్చెదని.

అదియునుంగాక

సీ. ద్రోణుండు బహుదివ్య బాణదీప్తుఁడు భుజా
బలశాలి శౌర్యసంపన్నహృదయుఁ
డక్షీణవిక్రముఁ డతిరథశ్రేష్ఠుఁడ
వీరుండు పార్థుచేఁ బోరఁబడిన
ధార్తరాష్ట్రులసేవ దరిఁగె నదా ప్తసై
నికులుగం డడఁగిరి నీవెఱుంగ
నైనను రాజుకృపాతిశయంబునఁ
గనిన యీరథమును గాఱ్యశాలి
గీ. దారుణాస్త్రశస్త్రశతులనా గలిమినే
నతనిఁదొడరి దివిజాలడ్డుపడినఁ
గూల్తు నెల్లభంగిఁ గురురాజ సా వ
యుప్పుఁదీర్తుఁ బ్రాణమానవడక.

శల్యు——(తనలో) నాకురదృష్టముకొలఁది యీనూతునకు రథసారథినైతిని. ఈతఁడు భుజబలగర్వితుఁడై మిట్టిపడుచున్నాఁడు. కావున నాయోపినలొంది యీతని సరోత్సాహపరచెదఁగాక (ప్రకాశముగా) అంగరాజ!

చ. వినిన జనంబు లీతఁడటివేశి యనన్ వలదింతరజ్జుల
ర్జునబలశౌర్య సంపదఁబనూంచి మొగంగమె చుఁకన్నిన్ను నా
తనిఁ గలసన్ జగంబెఱుఁగఁదా యుటఁ దప్పుశవిక్రమోజ్జ్వలుం
డనయము దె నీవుహాయన పీఁచఁడఁ వద్దిదిజేంద్రనందనున్.

అర్జునుని పరాక్రమము తెలియనట్లు పలికెదవేమి?

సీ. రాత్రియైనాఁడె క్రూరతఁ బోవనుగఁ జేసి
వాసిన యంగారపర్ణుఁ డితఁడె
ఘోషయాత్రావిధిఁ గురుపతిఁ జెఱవట్టి
మానమేదింప ... నితఁడె
ఖాండవోద్యానంబుఁ గాననేని సిగు
నడిచన్న నిర్జరపతిని నితఁడె
క్రీడాకిరాతుఁడై క్రోడంబునకు నాఁగఁ
బెనఁగి చిక్కిన త్రిలోచనుని నితఁడె

ఆ. నెక్కుడైన వీరుఁడే యర్జునుండొకఁడె
బాహుతులను డెందమునఁ దోఁచుగాక
వినుము! సూతతనయ మనఁబోవులాతఁడు
జెఱుతు మనుట నోరు చేయుగాదె?

కర్ణు—మద్రపతీ! ఏల దర్పాంధమున విశ్వశ్లాఘ్యంబుఁబలికి క్షాత్రవ్రతం బొగడెదవు ?

చ. నరునకుఁ బూనినట్టితినినం జనినాలిన దొడ్డవట్టులే
నరగలిలేక బెట్టుదరినప్పుడు నూడుము నన్ను నాతనిం
దిరముగ బాహుశక్తియును ధీరతయుం జెరవుం బలంబునె
వ్వరిదెస గాంచె దెక్కుడుగ నాదినుతింపుము మానుమంతకున్

ఓసైనికులారా! కృష్ణార్జునులఁ జూపినవారికిని, వారిని జంపిన వారికిని బనదనంబులు పెక్కులిచ్చెద. వేగము వారిని జూపుడు నేఁడు కృష్ణార్జునుల నిర్జించితీరెదను.

శల్యు—ఓయీ! అంగరాజ! కృష్ణార్జునుల సాహసముల్లుగఁ దలంచితివి కాఁబోలును. అందు గాండీవిని జయింతునని గర్వించుచుంటివి.

ఉ. అగ్గిసారంగలంచునటు లర్జును నెక్కటిదాఁక గోర్కినీ
కెగ్గిదిమాను మీఁవలుకు లెవ్వరు చెప్పగలేరు రూఢిగా

వ్రీగ్గఁగఁ గాలమువచ్చినాఁకా నాపచనంబులోకింత కర్ణము
ల్లగ్గలరిచ్చి శ్లాఘలు బలంబునదోమగఁ గోడటొప్పగున్.

ఆతని పరాక్రమము నోసింపఁ దలిచిన నాకర్ణింపుము.

సీ. రోషమహాటోపభీషణా హృతితోడ
సముదంచితంబు పారిరాజ్యగడంగి
దానధారాఖిల దంతావళములతోడ
సర్వాంగ పరిమళ శోభలంబుగడఁగి
చండస్వభావోగ్ర ఘుంటాగిరములతోడ
నాజికి సారమేయంబుగడఁగి
దారుణతుండాలిఘోరగృధ్రములతోడఁ
గలహాంబునందు సింగంబుగడఁగి

గీ. యుదరుస్సున్నగాడె యాత్రకళానలు
జ్వాలఁదు పార్థుతోడ సంగరమునకు
కీవు గడఁగి యెదిరిపెల్ల గాంధేయా నీ
కేటి బలము సమ్మనెందుఁ గలదు ?

కాన నాణెమున నాంకించి; గాండీవిని కృష్ణుని జయించుటకు
దగు రథికుల గొనకమ్ము. ఒకరు నుంకువ కృష్ణార్జునుల కావనేల !

గీ. గుంటిక్రొందుకను జేసిగొంకు లేనిగు
గనితొదవు దినకరుబోలి కేకులఁబోలె
వెలుఁగనమ్మక్షత్రద్యోతి నిలిపింబు
తోడిదగుగాక నీపెంపు దోఁచగలదె ?

సూతపుత్ర! నాపాలిశత్రుఁడవగు నీ యాగడము. ఎంత శౌర్యశాలి వై నను రణంబున నీకు విజయము గల్గుటసత్యము. పరశురాముని శాపమైనఁ నీ విజయమునకు నిరోధము కాఁజాలదా కో.

కర్ణు—(నిట్టూర్చి) మద్రేశ్వరా! ఎక్కువగా వచించితివి. జామదగ్న్య శాపవృత్తాంతము తలఁపునకు వచ్చినంతనే మేను ఝల్లుమనినది.

శల్యు—అంగరాజ! నీకంతటి శాపమిచ్చిన తెఱఁగు నెఱింగింపుము.

కర్ణు—బ్రహ్మాస్త్రంబుకొఱకై నేను బ్రాహ్మణుఁడనని బొంకగా నాతఁ డేను సూతపుత్రుఁడని తెలిసికొని యాభార్గవాస్త్రమును నేనా పత్సమయంబున మఱతునని శపించె. అదియెట్లనిన,

సీ. శ్రమమునన్వైరి యేను సోలాంబకములు ని
  క్కడు వెనవేయు నయ్యెడ నొక్క
యీఁ బెయ్యయెటకై నాయుజ్ఞానమున నంప
  తాఁకునఁ గూలుడుం దానఁ గలుగు
బ్రాహ్మణుండధిక కోపంబున నిదిహోమ
  ధేనువత్సంబిట్లు దీసి శల్య
నిహతంబుఁ జేసితినీవు ఈ వచనశ
  ల్యంబున సిపాతుండవగుము నీవు
గీ. సమరమేళాగ్ర సర్వరోత్సాహవృత్తి
నడచునరదంబు చక్రంబు పుడమిఁ గ్రుంగి
వలయునెవ్వారు మారొట్టని గెలువఁగోరి
శ్రమము నేసెదవతనిచేఁ జావుదీవు

శల్య! గతజలసేతుబంధనమేటికి? ఆవృత్తాంతము మఱతును. క్రీడినిఁ కృష్ణుని యొల్లిన నేటి యాహవంబున దునిమి తీరుదు.

శల్య—ఏమో! నీవు విజయోపేతుండవగుదువని నాకు విశ్వాసముగల్గకున్నది. నరనారాయణులు దుర్నిరీక్ష్యులై వెలుంగుచున్నారు వారి నెదుర్కొన నీతరమా?

కర్ణ—మద్రనాథ! ఎందుకిట్లాదినుండియు కవ్వడిబలంబును గుఱించియే నందివఱకేఁ బొగడెదవు?

చ. అనిమొన శత్రులం బొగడుటారయ మూర్ఖతగాదె యిట్టి దు
ర్జనుని సహింతురే పెలుచఁ జాపక సైరణసేయుకాలమై
నినుఁ దెగఁ బాడనైతి ధరణీపతి కయ్యమునై భరంబునన్
గొనకొని నాత్మకృత్యము నహం దశఁబంచిన వాఁడు గావునన్.

నీవు కుటిలుండవైనను నే నకుటిలుండనై రణం బొనరింతు నాతుదిపల్కుల నాలింపుము.

ఉ. కావున నీకు నప్రియము గౌరవరాజునకుం బ్రియంబునుం
గావిధి మెచ్చ బాహుబలగర్వ మఖర్వముగాఁగ లక్ష్మితిం
జేవయుఁ గీర్తియున్నత విజృంభణమున్ గనుగన్ విక్రమించెదగాం
డీవులఁ దాఁకి గెల్చెదఁ గడింది మగంటిమి యుల్లసిల్లఁగన్.

అదియునుగాక—

చ. వినుశరమహాస్త్రముల్ వఱపి విక్రమసంపద నాఁకుఁబోర్థుగ
ర్జునుభుజలీలకోర్చిన వసుంధరఁ జక్రము గ్రుంగ సారథం
బులకు నహార్యమై యొసఁగ పృష్టక తెక్కనశల్య! చూడుమీ
నను విశిఖావలీవిలసనంబున నావని యొప్పుమా వినన్

రథమును బోనిమ్ము—

శల్య—కర్ణ! హితముఁ జెప్పితి నంతియకాని, నాపైఁ గోపమేల?

ఉ. మేరువువోలె నొప్పిన సమీరకుమారుని పేర్మియున్ మహా
దారుఁడు ధర్మనందను సుధాత్రిగముల్ విజయానుజన్ముతో
పారఁగనున్నసొంపును సహాఁకృతియేర్పడ ద్రౌపదీసుతుల్
వీరల మీరి పొల్పునకు లీలయు గూడుము నూతనందనా.

(విప్రకృష్ణ)

తృతీయ రంగము

[కృష్ణార్జునులు ప్రవేశింతురు]

అర్జు — బావా! అగ్రజుఁడేల రణరంగమున కానరాకుండెను!

కృ — శిబిరంబున కరిగియున్నాఁడు.

అర్జు — బావా! కర్ణుఁడు నేఁడతి తీక్ష్ణముగఁ బ్రకాశించుచున్నాఁడు.

గీ. పట్టపగలింటి సూర్యునివగిది కర్ణుఁ
డుగ్రమూర్తియై వెలుఁగుచునున్న వాఁడు
మనరథం బిప్పు సూదన! మనలనిప్పు
బ్రదికి యుండిన శుభములు వడయవచ్చు

భీమ — [ప్రవేశించి] పార్థ! అన్నగారు ఎచ్చటను గనబడకున్నారేమి?

అర్జు — వాయునందన!

క. క్రూరకములగు సూతసుతుని
నారాచములొడలఁ బెక్కునాటినఁ జేత
స్సారము చెడి శిబిరమునకు
నారాజు చేరెఁ గనుకట యలుకగా నోర్వన్.

బావా! అచ్యుత! అగ్రజుని సేమ మరయక చిత్తము తత్తరపడుచున్నది. ఒకసారి శిబిరంబున కరిగి యాతని జూచివత్తము రమ్ము! అన్నా! భీమసేన! మేము రణభూమి కరుదెంచు నంతదనుక నీవే యీ కర్ణాదుల నెదుర్కొనుము.

[మాధవ ధనంజయులు ధర్మరాజు శిబిరమున ప్రవేశింతురు.]

ధర్మ—మాధవధనంజయులారా! నన్నుఁ బరాభవించిన యంగరాజును నిరపాయముగ వధించి వచ్చినందులకు మదీయ చిత్త మత్యధికానంద భరితమైనది.

మ. సురశైలంబుల మొత్తి కర్ణుని రణక్షోణిం జయింపంగనే
ర్తురె యవ్వీరుఁడు జామదగ్న్య కలితాస్త్రంబిద్ధతేజంబునన్
దొరనస్త్రార్చికి లావునం బవనుతోఁ దుల్యుండగర్ణుండు సం
గర సంక్రీడలయందుఁ జేర్కొనదగున్ గాంభీర్యధైర్యంబులన్.

తే. అట్టిబల్లిదు ననిఁ దెగటార్చి వీరు
లేమియునుగాక వచ్చితిరింత సంత
సంబు దొరకునులే నామనంబుచింత
వంత యెల్లను జెడ నరవర్యులార!

చ. అతనికి నాకునుం గలిగె నాహవమింతకు ముందరందుఁ బా
ర్థుఁడును సత్యకాత్మజుఁడు శాంతనవాంతకరుండు ద్రౌపదీ
సుతులును జూడఁగానతఁడు సూతకుమారుఁ డుద్ధ్వజ వాలినంబునే
సి తనువు దీవ్రకాండములఁ జెండఁగనే వెగడందితింగదన్.

కృష్ణ—(తనలో) పాపమీధర్మజుఁడు, కర్ణుఁడనిం దెగటారెనని తలఁచుచున్నాఁడు.

ధర్మ—అర్జున!

చ అరుదది నీవునొవ్వక మహాబలుఁ గర్ణువధించి తాఁడు
కుర్తుపతి నంతసింప నటుఁగూల్చెద సంగరభూమినేనరా

కర్ణుఁడును వీఁకబాఁకియును గర్వపుమాట ననంగనీక నేఁ
టిరణములోన నిట్లు ప్రకటించితె భవద్భుజవీర్యశౌర్యముల్.

అర్జు—అన్నా! కర్ణుఁడు రణంబున నత్యుగ్రుండై వెలింగె.

క. తనయురదంబెద్దినఁ జూ
చిన మొగమున క్రోధదీప్తశితవిశిఖములన్
ననుఁ గృష్ణుంగప్పిననే
ననఘా! కెలనరయఁజాలనైతి వెగడునన్.

పిదప విన్నఁ గదనస్థలిఁ గానక భయావిష్టచిత్తుండనై వాసుదే
వునితోఁ గూడ నిచ్చోటికి నీసేమమరయ నేతెంచితిమి డోలాందోళిత
ములైన మాచిత్తములు కుదుటఁ బడినవి. వాసుదేవా! రమ్ము అగ్రజా!

మ. ధనురాచార్యుని చావు చూచి తగరాధానందనుం డానుయో
ధనునిం దమ్ముల వారిసైన్యపతులనుం దాఁగాచు వాఁడై రణం
బున కుంభూనుట నింతసేయవలదే భూపాల యేపారిమం
డునె యాజింగల దీపమట్లెలిడు యుండుంగాక యేనార్చెదన్

చ. నరవర! పంపుమేను ప్రధనంబున కేగిన సూతసూనుఁడు
ద్ధురత నెదిర్చెనేనిఁ దల ద్రుంపక తక్కనని ప్రతిజ్ఞ సేసి ని
ప్పరుసున నిచ్చువాఁడనని పదంపడి యుఁటకతక్కుడు
వ్వరుసునిఁ జూచు మాడ్కినసుఁజూడుఁడు నీవును వాసుదేవునిన్

ధర్మ—ఔరా! కర్ణుఁడు చావనే లేడా? నీవాతని నెదుర్కొనలేదా!
నిక్కముగా నేను వంచితుఁడనైతిని. పరాభవాసల దందహ్య
మానమానసుఁడనై యున్న నా సంతాప మావు తీర్చితివని
యుప్పొంగితినే. మనమికఁ గౌరవుల జయింపజాలము.

క. విను కర్ణునికే నోడితి
ననవేటికి నీవునోడి తనిలజమాద్రీ

తనయులు మున్నే కూలిరి
మనతోఁ గూడంగఁగలననుర్ధియు నోడెన్.

మనమింకఁ గయ్యమునకుఁ బోనక్కరలేదు అర్జునా! పొమ్ము! భీమాదుల బిలచికొనిరమ్ము. శిబిరముల కరిగి, శాంతవృత్తిఁ జరింతము. లేదా కురునాథుని కడకేగి యాతని క్షమాభిక్ష యాచింతు, యాతని వయముఁ భ్రాతులమై కాలము గడపుదము రాధేయున కీవు వెరతువని యెరింగియున్నచో సుయోధనునకుఁ వైరము బూనియుందునా?

ఉ. నీ తెరఁగిట్టిదేని రణనిష్ఠకుఁ బూనక కాంగ్రహాదివె
ద్వైతవనంబునందు విమతాగ్రభుజాబల దుర్జయుండురా
ధాతనయుండు వానివనిఁ గాకశక్యుఁడనౌదు నన్న నే
నీ తెరువేలవత్తు మహిపాలుర నోర్చుటకంటె సేయుమీ.

గీ. అనివధింపఁ జిదఁ గర్ణునే నప్రతిజ్ఞ
సేసియిటుదెచ్చి సన్నిట్టుసేసితింక
కెట్లు నేర్చితి పోకన్నుఁగాత్తె నేల
వైపనేర్చితి ననుబగవానిసతువు

అక్కటా! వీరులు మడిసిపోవుదురనేగదా! నాకీ నాటికి బరాభవదుఃఖము కలిగినది? ఇంకవేయునేల? పార్థ నీవసమర్థుఁడవు

చ. హరిగలుగంగ నేటికిభయంబునవచ్చితి నీవు గాండీవం
బెరవుగనిచ్చి నీవునొగలెక్కుమొగిన్ రథమేయుఁగన్నని
ష్ఠురభుజవిక్రమోగ్రుఁడగు సూతతనూభవుఁ దత్సహాయులం
బొరిగొనఁ జేసి దౌర్ధనుని పోడిమి దూలఁగ నొక్కమాత్రముల్.

అర్జు—అచ్యుతా! వింటివా అగ్రజుని పలుకులు?

క. విను మొదలనుఁ గాండీవము
మ్మని నన్నొకండు పలికెనా శిరము గ
ఖ్ఖనఁ బగుల వ్రేయుటకుఁ జే
సినవాఁడఁ బ్రతిజ్ఞ నాఁడు చిత్తమున ననన్.

గీ. ఇట్టికష్టపుఁగేళికై యెట్లునేయఁ
బ్రతినపట్టుటఁ దగదె యిప్పలుకునీవు
వినఁగ నితఁడాడనిమ్ము హీంవిభుఁడు ధర్మ
వంతుఁడగుఁగాక చంపవలయుఁగృష్ణ

కృ—అర్జునా! ఆతఁడెవరని తలంచితివి? అగ్రజుఁడు గాని, కర్ణుఁడు కాఁడుసుమా.

ఆ. కర్మమాత్మభంగి గానక యిమ్మెయి
సత్యరక్షణంబు సలుపు పొంకె
భ్రాత ధర్మపరుఁడు రాజు మహాత్ముఁ జం
పఁదలఁచుట ధర్మపథము గాదు.

అగ్రజుఁడు వధ్యుఁడో యవధ్యుఁడో నీవే నిర్ణయించి యతనిం బ్రసన్నుం జేసి కొనుము

అర్జు—అచ్యుతా! అగ్రజుఁడాడిన పల్కులు సమంజసములని తలంతువా?

మ. కనదస్త్రంబుల నుజ్జ్వలోద్భటగదా ఘాతంబులం గాలఁగే
లను విద్విట్చతురంగ సంఘములు గూలం గేలి సల్పంగఁజా
లినయాభీముఁడు పట్లఁ గాక ననుదోర్లీలాసమగ్రుండవై
యనిలో నిల్వఁగలేని నీవిటులు కీడాడంగ నర్హుండవే?

సీ. నీవు జూదంబాడగా వైరబంధంబు
గౌరవజాతితోఁ గలిగెమనకు

రాజ్యనాశంబు నరణ్యవాసంబును
దాస్యదైన్యంబు నజ్ఞాత దుఃఖ
ములుఁ దెచ్చికొంటిసిగ్గొలయుదు నీవునం
బున సంచు కేసియు ననికిఁజాల
కున్న వానికిఁ దాల్మియొప్పగుఁగాక ప్ర
ల్లదములు వలికిన లాఘవంబు

గీ. సెందు మున్నెమి చేసినఁ జేసితింక
నైనదుర్బుద్ధితనములు మాని తగిన
పౌరుషము లేమి సేయుఁగ నూరకుండు
మిడుమనిన హారు నైతురే యింతవట్టు

హారుఁడుగాని మరేదైనగాని • నాకురణంబున నెనయుగుదురాఁ నేననిన వలుకులకుఁ గినియకుము. నన్ను మన్నించి పంపుము కర్ణుని జంపి వచ్చెదను.

ధర్మ—అర్జునా! ఎందులకు? నామనసిమీరు బహుదుఃఖభరితాత్ములైతిరి కావున నాశిరము ఖండింపుము. నీకింతపని కష్టంబైనచో గాననములకరిగి తాపసుండనై చరింతును. కౌరవుల సమరంబున నిర్జించి భీమసేనునకు బట్టంబుకట్టుము. నేను పోయెదను
(పోబోవును)

కృ—(ధర్మజు చేయిబట్టుకొని)

సీ. నరుని ప్రతిజ్ఞ భూవరనున్నఱుంగని
యింతయు కాదేని నితఁడు నిన్ను
జాడినమాటలు నంతరంగంబునఁ
బట్టవు పెద్దకోపమున నీకుఁ
దనునొప్పఁ దూలికె యాన్యునకు గాండీవ మి
మ్మని ధిక్కరించె నాతని వధింప

ప్రతినబట్టినవాఁడు భావ్యంబు గాని యు
వ్వలుకేవు పలికితి పరమధర్మ
గీ. మైన సత్యనిష్ఠఁ బాసి బొంకుట కోర్వ
కునికిఁ జూచియైన యుల్లమునఁ ద
లంచి యట్లు వలుకఁ బంచితే గురుని గీ
టాటుట యుపధించుటగుటఁ జేసి

నిన్ను వేడుకొందును. నిగ్రహయామతివై మమ్మిరువుర సైరిం
చుము. ఎందులకీ వృథా వాగ్వాదము? కర్ణవధ నేడు జరిగి తీరును.

ధర్మ—(ప్రసన్న వదనుఁడై)

కం. ఇది యట్టిద మానంబునఁ
బదిలుఁడ గాకేను మున్ను పదిలినకతనన్
హృదయముఁ గలఁగిన నాకై
యుక్తియును దోఁపమి వికారుఁడనైతిని మహాత్మా.

అర్జు—(ధర్మజుపాదములపైఁబడి) అన్నా! కోపాతిశయంబున నోడ
లెఱుంగక యాడిన పలుకుల నాగ్రహింపక సైరింపవలయు

ధర్మ—లెమ్ము. ఇందు క్షమించుట కేమున్నది?

కృ—రమ్ము. అర్జునా! వేగముగ వెళ్ళి కర్ణుని వధింపవలయును.

ఉ. కౌరవసైన్య మగ్గలము గావె నదున్ భవదీయసేన క
వ్వారణకోటులా తురగవర్గము లా రథసంచయంబు లా
వీరభటావళుల్ బహుళవిక్రమ కౌశలశాలి నీ శరా
సారములన్ బడెన్ బడఁ గృశించెను శిష్టుడు నీకు దోఁచెడే.

కృతవర్మ శల్యులను, కర్ణుఁగూడ నేడు నీవు కృతాంతుని
పాలికంపి తీరవలయును. నీయగ్రజుని, నాయునందనుని, నాఁడు సభలో
ద్రుపదాత్మజను పరాభవించిన విషయమును మఱువకుము.

అర్జు—అచ్యుతా! ఆతని దుష్కర్మంబుల నింతలో మఱతునే.

క. సురగరుడోరగ విద్యా
ధరాదిభూతములు సూత తనయుఁ గేఁడే
బొరిపుచ్చిన ననుఁ బొగడుచు
నరుగుండఁగా విడిచిపట్ట కింబుజనాభా.

నడువుము. అగ్రజా! మాతోరిమ్ము కర్ణవధఁ జూతువుగాని.

(నిష్క్రమణ)

చతుర్థాంకము

[కృష్ణార్జునులు ప్రవేశము]

అర్జు—బావా! అచ్యుతా! నాగాస్త్రముచే నాకిరీటమును బక్కైచిన యయ్యెఁ గిరాజు నెట్లు ఒగ్గెదను?

కృ—తొందరపడకుము. [illegible] రాజు పరిహాసము నిష్ఫలమైనదిగదా! భార్గవాస్త్రమును శాంపవర్చిన [illegible] మెఱచెగదా? త్రైలోక్యజయము నకు సందియమేమి! నేను చెప్పినప్పుడుమాత్ర మహానుంభైన యింద్రాస్త్రమును బ్రయోగించుము.

కర్ణ—(రథమునుండి క్రిందికి దిగి)

సీ. అరదంబు చక్రంబు ధరణిఁ గ్రుంగ [illegible]
నెత్తెదనంతదాఁక నేయకుండు

గీ. భూమిస్థుఁడ నిపు రథస్థుఁ డ
వియ్యెడఁ దగవగునె యుద్ధమునకు

విరథుల వాని విరథుని నాయుధం
బిడినవానిని చూడు జేయ రెండు

మహిని శూరుఁడవనుమాత్రఁగా దుత్తమ
కులుఁడవు రణధర్మకోవిదుండ

ఆ. ఇట్టి నీవు దగినయట్టి భంగిన యని
నేయువలయు నిట్లు చెప్పవల్లఁ
బాడి దోర్పఁడంగఁ బలుకుటగాని గో
విందునకును నీకు వెలచిరాదు.

కృ—కర్ణా! ఉద్దామ దురభిమానమునటుంచి నేఁడు నీతిశాలివై తివేమి?
ధర్మమెటనుండునో శుభమచ్చటనే యుండునని ఈ వెఱుఁగవో!

ఆ. పరమ ధర్మపరులు పాండుభూపాలభ
సుతులు వారి సతుల శుభము లొందు
ధర్మహీనులైన ధార్తరాష్ట్రులకు బా
టిల్లు నిర్వధముం గూర్చి తెలిపెద వినుము.
ఇంకను నీభాగ్యకీర్త్యముం గూర్చ తెలిపెద వినుము.

సీ. గుంతియును సందఱు గొడుకులు మృతులై
యుండంగ లక్కయిల్ మండఁజేసి
కపటంపుజూదంబు ఘటియించి ధర్మాత్ము
డగు ధర్మసుతు సిరి యపహరించి
యంతఁ బోవక ద్రుపదాత్మజఁ దెచ్చి స
భాస్థలి సభ్యులు భంగపఱిచి
యమ్మహాత్ముల జంప వధవికి ఘోషయా
త్రావిధికి నెపమున దాడిపెట్టి

గీ. బాలునభిమన్యు నొక్కని బహురథికుల
బనిచి చంపించితిరి సుయోధనుఁడు దలఁప
గాని యుత్పాతములు కావిట ధరించిన
యిన్ని చేసెను నీవాడి యెంతపాపొ,

అర్జునా! ఆలసింపకుము. కర్ణుని శిరస్సును దునుము సమ్మోహా
స్త్రము ప్రయోగింపుము. అధర్మమని వెఱవవలదు.

అర్జు—ఇదే శరము విడుచుచున్నాను.

కృ—సెబాష్, అర్జునా! అల్లదే చూడుము.

గీ. తామరం బాసిన కమలంబు కరణిఁ బొలుచు
కర్ణుతల యిలఁ బడియెను సుదీర్ఘకాంతి
నొప్పునట్టియుఁ జూచి కల్యాంగదు శిరము
ద్రెస్సిమోడ్పైన యురదంబు ద్రిప్పెనహహా!

రమ్ము వగాభవఖిన్నుండై యున్న యుధిష్ఠిరుం కీవార్త నెఱింగింతము.

ధర్మ—(ప్రవేశించి) అచ్యుతా! కర్ణవధము గూర్చి వింటిని.

కృ—యుధిష్ఠిరా!

గీ. రథికవర్యుఁడైన రాధేయుఁ బొలిసిన
యపుడె యెల్లఁ బోలిసె నని తలంపు
కౌరవులకిఁ డంగె వైరంబు నాకింక
నెదురులేదు ప్రీతిఁ బొదలు మధిప.

ధర్మ—అచ్యుతా! ఇది నీకరుణవలనఁ గాదె, భవత్కృపాంగ జీవితులమైన
మాకపజయము వాటిల్లునే?

కృ—నన్నట్లు నుతింప న్యాయమగునా?

చ. మనమునఁ గూర్మి గానతగు మాటల నాకుఁ బ్రియంబొనర్చెదో
పృథను వినుమి యజయంబు నకు భూవరనీను నిజంతమాత్రమిా
యనుజులు నీమహాబంధులు సహోద్భవ విక్రమశీలురట్టి ని
న్ననొకఁడు పోరమాఱ్పోక నగ నూలో నీయావరకుఁ జనేర్చునే.



పాండవవిజయము



సప్తమాంకము

ప్రథమరంగము

[దుర్యోధనకృప కృతవర్మాశ్వత్థామశల్యులు ప్రవేశము]

దుర్యో—అక్కటా! కర్ణమరణము నాకు బహు విచారదాయకమైన దిగదా.

కృపా—సుయోధన! మొదటినుండియు నీకిది తగదని చెప్పుచుంటిమి గదా! నీవు వినవైతివి. నేడు మహాయోధులకొఱకు విచారింప వలసివచ్చెఁగదా! మనకడ నెంత సైన్యమున్నను వారలకీడవ దు సుమా!

చ. కౌరవును లావుఁబొంగలుఁగు వీరులపోరుఁబద్ధహీనతం
బొరసితి మత్రుకేత్రుహతి భూవరదిక్కునవారికొల్లఁగో
యిరి విను పాండురాజసుతులే వురుగట్టికె రెప్పచందమై
హరి తమఁగావఁగా వెలసిరక్షితదేహపలాన సంపదన్.

అదియునుగాక.

ఉ. ద్రోణుఁడు సూతనందనుఁడు ద్రోణతనూజుఁడు నేనుశల్యుఁడుం
ద్రోణపరాయణత్వమున దర్పమునూపఁగ నీవ్వఁదమ్ములన్
బాణపరంపరల్ గురియఫల్గుణుఁ డంచలమీఁరిసైంధవ
ప్రాణమునాఁచికోలు నరపాలతలంపగ మర్త్యకృత్యమే?

పోని మొక్కొకపనిజేయవలెను. ఇప్పటికే బహునేఁడుదినములు గడచినవి. ఇరుపక్షములవారును మిక్కిలి డస్సియున్నారు. హరియుఁ

గాదనఁడు ధర్మజుఁడు నన్నుఁ గింపుచు నింకనుమాట కనుఁజాలెను రాదరు
సంధిజేసికొనరాదా సుయోధనా!

దుర్యో—గౌతమా, నీహితవాక్యములఁ గాదనఁగారు గాని యుక్తిసాధ్యవిష
యంబున సంధిపొసఁగుట యసంభవము. ఎట్లనఁగా?

సీ. కపటంపుజూదంబు ఘటియించి రాజ్యంబు
గొనిధర్మజునిమునుఁ గుందఁజేసి
సభ నేకవస్త్ర రజస్వల నమ్మాయి
పాంచాలి ముందలఁ బట్టి యీడ్చి
వంధిజేయఁగఁ జూచి శౌరి యేతెంచిన
సన్నిధంబున నపుడుఁ బొనర్చి
పలువురుఁగూడి సౌభద్రు నొక్కని బాలు
గిట్టి యొంటిగాఁ గూలఁగొట్టి చంపి
గీ. నేఁడు దుశ్శాసనుని ఱొమ్ము నెత్తురసల
సుతుఁడు మనమునఁ ద్రావుటఁ జూచి కొఱఁతి
ప్రతినదీర్చినతండని భయమునొ
పొందఁగోరిన సంధియేల పొసఁగు నిఁక

సమస్తభోగములను యనుభవించి రణంబున మిత్రులనందఱి
గోల్పోయితిని. ఇంక మిగిలినదొక్కటే ఒకరిదయను గోరిన రాజ్య
విభవం బేసిక నొల్లను.

చ. విభవమునుం బ్రతాపమును విశ్రుతకీర్తియు నాయుధర్మపు
ప్రభుతసమాన వృత్తియును దైన్యము నొందుట కార్యలాభమే
తభయుతఘోర సంగరమునందు దాత్తపదంబునకేగి భీష్మకుం
భభవజయద్రథాదులగు బంధులమిత్రులఁ గూడుకొందుఁగన్.

కృపా—అదియేటిమాట పోనిమ్ము, సంధికిష్టలేకున్న పోరుదము.
జయాపజయంబులు దైవాధీనములుగదా?

శకు—సుయోధన,

చ. వెరవును లావునుం గలిగి విక్రమసంపద సొంపుమీఱి భూ
వరభవదీయులైన బలవర్గము నొద్దికమెచ్చ వీరనై
బురికొలుపంగ నిర్జయులబోలెదు నెల్లగబాసి ముందరై
స్థిరముగఁ జేయఁజాలు నొక ధీరు నొనర్పుము సైన్యనాథుగన్

సుయో—అట్లయిన మంచిది ఆచార్యపుత్రా, అశ్వత్థామ సంగ్రామ విధానమెఱింగిన యోధుడవు,

గీ. అనఘ, నీవు నాకు నాచార్యసూనుల
నేఁడు గడయుగాన హితము సెప్ప
దగు బలాధినాథుఁగ జేయునర్హుని
నెల్లవిసగ నిశ్చయింపవలయు.

అశ్వ—శల్యుఁడు లేఁడా?

గీ. కార్తికేయుం డధీశుఁడు గాన మర్త్య
వెలయుచుండెఁ గాని దైత్యులగెల్చుకరణి
మద్రవిభుఁ డగ్రణిగ నేఁడు మనకు నతఁడె
కడిదిపగ నజయుఁడగుఁ కౌరవేంద్ర.

దుర్యో—మద్రరాజకంఠీరవ, సేనాధిపత్యము వహింప నీవు సమర్థుండవు
నా కోరిక మన్నింపుము.

శల్య—నేనొకప్పుడు నీపలుకుల కెదురాడితినా?

మ. భుజవీర్యంబున నచ్యుతార్జునులు నన్ బోలంగ లేరల్కఁ బ
చ్చిజయింపంగ గడంగినన్ సురలు నాచేనొత్తుగనేడి యు
క్క—జవుం జేవయు లావు జూపువడికిం గాంతేయు లేయోద్ధగా
బ్రజయున్ నీవ్రజయుంగలంగ జెలగం బాటింతు నాటోపమున్
నాప్రతిన నాలకింపుము, ఓకౌరవయోధులార! ఓసుయోధన!

శా. గంగానందను పోటు మెచ్చక గురుం గాదంచు రాధాసుతుం
బెంగీడాడుచు నీటఁ జెచ్చెద [illegible] యొక్కటిన్
సింగయ్యాంబుల ము[illegible]నమునను వ్యాఘ్రంగుబుజాపరి
ల్లంగిత్రింప ధనుఃకళాకృతిని లీలాకేలిగన్ [illegible]

దుర్యో—నా కత్యధికానందముం గల్గించిన రాధేయ సంహారమునకు తోడ్పడుదనము.

(నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము

[దుర్యోధనుఁడు ద్వైపాయనహ్రదమునఁ బ్రవేశించును]

దుర్యో—అక్కటా! నా మూలమున నందఱు సోదరాదులు తమ యసువులఁ గోల్పోయిరి కదా! తుదకాయాన నన్నుం డనై యీ మడుగున దాగియుండవలసిన యవస్థ సంభవించినది. హా! హా విధీ!

అనుబంధము 6

ఎవండీ! సంజయా, రణమందలి విశేషములేమైనఁ దెలుపఁగలవా?

సంజ—ప్రభూ, కృపాచార్యాశ్వత్థామలును తప్పఁ దక్కినవారిని శల్యుని మాత్రము ధర్మజుఁడు జంపె.

దుర్యో—అక్కటా! మహాయోధుఁడగు శల్యుఁడు ధర్మజునిచే హతుఁ డయ్యెనా?

సంజ—ఓయీ మూఢసుయోధన! కోరి నిన్ను ధర్మజుఁడు వెదకుచుండె కాని నిశ్చయముగా నాతఁడు కోపించినచో నీవెచ్చట నిలుచువాఁడ? ఈ యోధులందఱు నీ పాలిటి [illegible]గుదురా?

దుర్యో—విచారించిన ప్రయోజనమేమి ?

గీ. మానమానిని లేకుండ మడిసి చెల్ల
 వారుణీదేవ బొందు భూరమనూడ
 లాప్తులుందరు నన్న వారావహాముస
 బడకితొలఁగితిఁ బోటులఁబడియు నేను.

ఆయాసము మిక్కుటముగ నున్నది. కొంతతడవీ ప్రాంతంబున విశ్రమించి, యటుమీఁద కదనస్థలి కరుదెంచెదను. (జలమున మునుగును)

[కృపకృతవర్మాదులు ప్రవేశము]

కృప—సంజయా, రాజెక్కడ ?

సంజ—ఆయాసఖిన్నుండై యీమడుగున దాగియున్నాడు.

కృప—పాపమెంతగతి చేకూరినది

చ. నరవరుఁడేము సంగరమునం బడకుండ యెఱుంగనక్కటా
 బరవనమేదివచ్చె బిలవన్ [illegible] యునీ మడుగూర్చకోలుదు
 స్తిరమను బుద్ధినిప్పటికి శత్రులకన్నొగగించలంచి యీ
 వెరవునడాఁగ సర్వపృథివీపతి దుర్దశనిట్లు పొందునే.

ఓయీ సుయోధన ! మేము కృపాచార్య కృతవర్మాశ్వత్థామలము భయంబుడిగి యీవలికొక్క పరిరమ్ము.

దుర్యో—(ప్రవేశించి) ఆచార్యవర్యులారా ! నమస్కరించుచున్నాడ.

కృప—దీర్ఘాయురస్తు. కురునాథా ! ఏల యీమడుగున దాగితివి.
 మేములేమా ! రమ్ము రణమొనరించి పాండవుల నుఱుమాడు
 దము. మేము జీవించియుండఁగా... మాకిదుష్ప్రాణము లున్నం
 తదనుక సెఱుభయ లేదు.

దుర్యో—కృపాచార్యాదపిఖులార !

చ. తనువృషునాస్త్ర శస్త్రముల కాఁకుననొప్పిడచ్చి క్షత్రినా
 మనము పశంబుగా కెడలె మాటలచందముమాడ మీరుడ

స్సిన యీబులున్న వారల జెప్పం జేడుతొలంగి నేటి మా
త్రసించుపుం జెల్లి పైఁ గొని రాసెగెల్చుటకు వచ్చినన్.

అశ్వ—రాజరాజ, ఇన్నాళ్ళును లేనిపరాభవమునేఁ డేల?

ఉ. ఏలను మానమేను నమువానరె నిప్పైఁ గులునేటితోడఁ బాం
చాలురి నెల్లఁ దీవ్రశరజాలములఁ బొలియించి కాని భూ
పాలక పుచ్చకత్తళము పాటిగఁ బట్టను నాదుమాటలి
య్యాలి తనంబు వాపిదఁ బ్రియంబొనరించెద నిందరగ్రజేకిఁకా

కృప—ఓహో! పాండవులరుదెంచుచున్నారు. రాజరాజచోదనంబెట్లని
వారికెట్లు తెలిసెనో.

మ. ధరణీనాయక పాండుపుత్రులు సముద్రామోద్ధతిన్ వీరవ
చ్చిరి వీరిన్ వడిఁ గిట్టి తాంకిఁ దవము నాచిత్తంబు నీ రాజకుం
జరదేవిప్రాంకి దోల గిపసి సుహాన్నైన నేచుడించి
చ్చరయాపి చినపేళ్ళఁ జెన్నెగుంజేరంగ నేతెంతుమా.

దుర్యో—నేనీదుర్బలస్థితిం రణముకై పంచాలను మీరు రాత్రియైన
పిరప నిచ్చుటకిరండు. (మరలజనువు న సముసంగుని)

[కృపాచార్యులు నిష్క్రమింప పాండవులు చేటంగొండ ప్రవేశింతురు]

ధర్మ—ఓరీ కిరాత, సుయోధను పసి పుప్తాబించిదిచోట నేనా?

కిరా—చిత్తము ప్రభూ!

ధర్మ—వాసుదేవ జలస్తంభన విద్యాగరిమంబుగడెటట నాలంకేయగాధ
మైన హ్రదంబున సురక్షితంబుగ దాగియున్నాఁడు.

భీమ—(బిగ్గరగా) యుధిష్ఠిరా!

ఉ. మాయలు గల్గుదుష్టులకు మాయ ప్రథమంచెలె సందరుగాని
ర్మాయత కల్లసిల్లెడు పరాక్రమలీల గొల్చి కృష్ణునే
తేయులు దొల్లి మాయల నెప్రబలాత్ములై దర్పథో
పాయములన్ జయింపరె కృపాలు! విష్ణువు నింద్రుఁడుం దగన్.

ఈతఁడభిమానధనుఁడు పోటుమాటలఁ బలుకుము. పౌరుషమున నీ వలికి వచ్చును.

ధర్మ—(ప్రాదమును సమీపించి)

చ. ఇటులగునే సుయోధన! మహీవలయంబున నిట్టి వైన మె
చ్చుటవినఁజూడఁ గల్గునె యసంఖ్యులు రాజులు నీకుఁగాఁగఁజ
చ్చుటయునుబంధుమిత్రులు విశుద్ధచరిత్రులు పోరనష్టు క్రుం
గుటయునుజూచి తేమిటికిఁగ్రుంకితి నీళ్ళనుజావుదప్పునే?

ఉ. శూరుఁడవంద్రుఁగా మనువుపోవుట శౌర్యముచొప్పుయాన నే
యూరికిఁబోయె నాజిస్పృహరోషముదుర్జేస్పృహుఁడన్న మాత్ర యే
కౌరవవంశజాతుఁడవు గిట్టఁజచ్చుటఁజెచ్చుబోటిని
పేరునుబెంపు మాలియరణ్యపదము నవ్వాగినిక్క సేయుదే

దుర్యో—(తనలో) అక్కటా, యుధిష్ఠిరు డెట్లు ఎత్తిపొడుచుచున్నాడో
హృదయమా! మానాభిమానముల నొకింతసేపు విడిచి పెట్టుము.

ధర్మ—(సుయోధనునుద్దేశించి)

గీ. క్షత్త్రధర్మంబు విడిచినఁ గలదెయిహము
బరముఁజేరొలగింబునఁ, బలుకుపల్కి
తెల్లమరచితె వినుమని పొల్లులైనఁ
గట్టుపాట్లుగా ననుకొలగా వవచ్చు

మ. భయముం బాయఁగఁద్రోచి వీరగుణముం బాటించి సంగ్రామ ని
శ్చయబుద్ధిం దలకొల్పి పౌరుషము మైఁ జూపొందఁగ గా
కయధీరత్వము నాకునాడెమువ వీఁకం బెల్పి పేరాఁట మో
తియుఁ బేరమ్మోడు రమ్ము లెమ్ము దిగినం దైన్యమ్ము వచ్చెంజామీ.

ఓసుయోధన యప్పటిలో వినావివరె దాగియున్నఁ బ్రయో
జనమేమి? నీవు రింపుకొను బకీరె నిండకొరవులుగలవు.

చ. అనిమిషు నోర్చి యంబ్ధి గిరియందగయు నీలగ వచ్చువేళ న
చ్చిన సురవర్మసౌఖ్యములు జేకొని రెండవ దెఱంగులందు నో
ర్వనియది లేదు డాఁగనగు బాహువు గ్రాణముచెడఁ దెచ్చికోకె
వినుము నీవెదుర్చ్ఛదగు పేయుకిధాగులఁ జాటిచెప్పెగన్.

దుర్యో—(నీటిలోపలనే యుండి) ఓయీ! ధర్మగాఁడ!

సీ. వరుసఁ ద్రుపాణభయంబు బాయుటయ గుదయ్య
వినుము తెల్లంబుగా మనుజనాథ
రథవాహసారథి రహితుండ వగుటను
బాణాది హేతు సంపదలు లేమి
బరివారశూన్యత వాటిల్లుటను బంధు
మిత్రసహాయులు మిడిమి [illegible] గ
జన్ముటఁ బోటుల నొచ్చి మేను డస్సి
కూరిచి త్రిభువను బోలెకాలము

గీ. తనికి జేసియుఁ దొలఁగితి నోదిగి కేద
జేయుకొని రణమునకును దీర్ణవృత్తి
వచ్చువాఁడను నీవు మీవారునిక్క
మింపుడంతకు మఱి రండు సోమనూపు.

అదియునుగాక

చ. ద్రుపదతనూజులన్ గెలిచి ద్రోణుల [illegible] దశిల్ల నీ[illegible]
మ్మపజిత దగ్ధహీనులగు [illegible] జేసి నను స్థభూమి వతి
త్స్వపదమంగ గంటి నేనిగు వృథారథ సంబని గుణపుగాము
ర్ణువమట భీష్మలేకుని గురుండు మృతుండగుటన్ ధరాధిపా.

నాకు రాజ్యము వలదు నీకే యీయుర్వి నిచ్చితి సుఖంబుగ నీవుఁ దమ్ములు కొలుచుచుండ రాజ్యము నేలుకొనుము.

గీ. ఓడి వచ్చినాడ నుద్ధతి నాకేల
యుద్ధము మాని నీవ యుర్వి నేలు

గుఱ్ఱములు నేనుఁగులులేని బయలు నీ
తలనె కట్టుకొనుము ధర్మతనయ

ధర్మ—ఓయీ! శల్యుఁడుగాని మనుష్యులెవరిని చంపనుత్సహింపలేదా? రమ్ము ధర్మమైనయుద్ధముఁ జేయుదము. నీవుగెలిచితివా, యీ రాజ్యమంతయు నీదేయగును. లేదా మాదియగును. ఇప్పటికి దెచ్చుకొనుము. కమలనాభుఁడు సంధిగావింప మీకడకేతెంచినపుడు నీవాడినపలుకులు? నీకొనర్చిన యపకారము లెన్ని యున్నవి? లాక్షాగృహమునఁ గాల్పించితివి. నీటఁద్రోయించితివి. విషాన్నముఁబెట్టించితివి. అన్నియు సహించితిమి. రమ్ము పోరి జయాపజయముల స్థిరీకరించుకొందము.

దుర్యో—(తనలో) ఇంకను నోర్చుకొని యీల జీవములపై నాశించుట? సమస్తభోగములను ననుభవించితిని (ప్రకాశముగ) ఓయీ యుధిష్ఠిర!

సీ. మీరేవురును బరివార బాంధవమిత్ర
సహితుల రఖిలాస్త్రశస్త్రవంతు
లరిశిరస్యందన తురగసమేతుల
నేనొకరుండ నిహీనవాహ
రథ్యంబు గిరితాళ శస్త్రంబు హీన
హీనతనొందితి నేవిధమున
ననిరొనర్పఁగ వచ్చునదిగాక పోటుల
సన్నిలింగదు మీకుచెప్పిలేదు

గీ. పరుసఁదగ నొక్కఁడొక్కఁడ వచ్చిపోరఁ
డీపుడ వెడలిమిమ్ముఁదలఁ నెల్ల చెలుల
జుట్టముల రూపుమాపెద జుట్టుముట్టి
పలువురొక్కనితో బోరఁ పాడియగునె?

ఈ నందియును తోడనే యింతదనుక యుపేక్ష చేసితిని. దుష్టుండ
అను వధించి భీష్మద్రోణాది మహాయోధుల ఋణముఁదీర్తును. కాచి
కొనుఁడు

ధర్మ—సుయోధన నీపలుకులు సత్యవచనములు కావని యెవరనఁగలరు?
నీవొక్కరుండవై మమ్ముందఱను గెలువఁగల్గిన నీచే నధర్మ
యుద్ధము జేయింతు ననుకొంటివా ?

చ. వలసినయస్త్రశస్త్రములు వాహనముంగొని యొక్కఁడవై నిన్
గెలువఁజయించువాఁడనని గర్వమునీ వడఁగించితేని నీ
యిలవకలంబు గైకొని వహింపుము రాజ్యవిభూతి వాఁడు నిన్
దలపడిపోరఁ జుట్టలును దక్కటివారలు నిల్చి చూడఁగన్

దుర్యో—పాండవాగ్రజా,

గీ. చింతకాయలు గుత్తులు వేయ్కనేయు
భంగిసంగ్రామమున నూత్నభంగులెడఁదఁ
గౌతుకమునేయుఁ గావున గదధరించి
నిను సహోదరులను యోధులఁ ... తు

ఇదిగో శిలాసారోదరంబును, గట్టిపట్టి కావించితంబును నగు మదీయగదఁగొని వచ్చుచున్నాఁడ. (ప్రవేశంబు వెడలివచ్చి) రండు, మీలోనెవ్వరు వచ్చినను వారిలో నొక్కఁడైనను సరియే.

కృష్ణ—యుధిష్ఠిరా,

చ. ఒకరుని జంపితేని సకలోర్వియుఁ గైకొనుమంట నీవు మున్
శకునికి మాయజూదమున సంపదలెల్ల త్రయోదశాబ్దముల్
ప్రకృతినమర్చి యొడ్డినటులె సది పం చెవుఁగయ్యమయ్యె
త్రుంకులమునెల్ల దుఃఖపడి త్రుంచుట దుడిబం దెమ్మాడినన్.

కావున మీ చేతపురిలో భీముఁడే సుయోధనుని కొక్కింత యీడగు వాఁడు భీముఁడు బలాధికుండైనను సుయోధనుఁడే గదా రణకుశలుఁడు.

భీము — అగ్రజా ! నాకు చేయఁదగునదేమి ?

కృ — వాయునందనా ! ఇంతకాలము సైరణ వహింపఁగునా,

మ. బకనిర్ధ్వంసన మాచరించి హిడింబప్రాణముల్ గొంటివి
చకనిర్మూలన కేళిఁ జేసితి జరాసంధాంగసంస్థైర్యభం
జకలీలన్ విలసిల్లితివి ఘనమ్మునన్ సంగ్రామసీమంబులో
దొకశౌర్యంబు నెదుర్కొనీకు మదినోర్పూనింప కిట్లాడితిన్.

భీమసేన ! వినుము (రహస్యముగ)

చ. తలువతనంబునన్ వఖరఁ ద్రౌపది ముందలపట్టియీడ్చి యా
ట్లులఁ బగఁజూచినీవు దగనాడిన రెండుదెగంగుల ముందె
పాలయుఁగ దుశ్శాసనుని గొంక్కటిఁదీర్చితి తీర్పుమింక బా
హాబలశక్తి వీనివనియుం ద్వాదశమాసంబునన్.

(దుర్యోధను నుద్దేశించి) ఓయీ ! కురుకులపావన! రమ్ము గాంగేయకుంభజకర్ణ శల్యాది మహాయోధులందరును చూచిరి. నీ వొక్కరుఁడవు నిలిచియున్నాఁడవు రమ్ము. నిన్ను గూడ వేగముగ వారి కడకంపెదను.

ఉ. ఇట్టిది క్రూరకర్మమని యించుకకొంకక లెక్కయింటఁ జి
చ్చొట్టికి మాయజూదమున నుత్తముఁ ధర్మజుఁ దూలఁబుచ్చితా
చుట్టలఁ బెద్దలుం జెంతలఁ జూడఁగ ద్రౌపదిభంగపెట్టితి
ట్టనిలేకఁ దత్ఫలము లన్నిటి నొందుము చేరితగ్గకుమా

దుర్యో — ఓయీ వాయునందన ! ఏమలకీ యుపవనా డాంబిక వాక్య ములు ? నీబలంబును నాశేవయు పిరికందలకును గూడ దెల్ల ముగుచు ఇదిగో దాగుటు ని గమనించిరమ్ము

బలరాముఁడు — (తెరలో) కురుపాండవ యోధుల ప్రహారంబు కడనా యున్నది ?

కృ — ఓహో ! యుధిష్ఠిరా కౌరవశ్రేయఃకాముండగు బలరాము

దహించుచున్నట్లున్నది ఈగదారణంబు నాలోకించి యాంత
జేయుదునో.

బల—(ప్రవేశించును)

ధర్మ—బావా! బలరామా! నాసమస్కారములుగొనుము.

అర్జు—అహో! నేనెట్లోర్తుని సంగ్రహింతును. శశిరేఖ విగత భర్తృక యయ్యెనని విని యాంతఁ డెంతగా కుందునోగదా!

బల—ఏమీ! రణంబున ఘటోత్కచుఁడు ప్రాణముల బాసెనా?

కృష్ణ—అభిమన్యుఁడుంకూడ!

బల—అహో! ఉత్తరకూడ నిట్టిగతియే సంభవించినదియా? భీమసేన దుర్యోధనుల కిద్యోత నీగదారణ మెవరు నిర్ణయించిరి? ప్రజాపతి యుత్తరవేదియన ప్రసిద్ధిగాంచిన శమంతక పంచక పుణ్యస్థలమున్నది. అక్కడ ప్రథమంబున నిధనంబు నొందిన వారికి సద్గతులు కలుగును.

(అందరును బోవుదురు)

(దుర్యోధన భీమసేనులు యుద్ధమొనరింప నందఱు చూచుచుందురు)

కృష్ణ—ధర్మయుద్ధంబున భీముఁడు రారాజును గెలువలేఁడు. కావున కూటోపాయము నవలంబింపవలయును.

అర్జు—మనభీమసేను డావేశమును పొందియున్నాఁడు. ఏమిచేయవలయునో చెప్పుము.

కృష్ణ—పూర్వము ద్యూతసమయమున భీముడు సుయోధనుని గదచే తొడలు విఱుగఁగొట్టుదునని శపథము చేసియున్నాఁడు. జ్ఞాపకమున్నదా? ఊరుభాగమును గొట్టుట గదాయుద్ధంబున నధర్మమగుట సంశయించుచుంటివి. అదియుఁగాక భీముఁ డట్లొనరించినచో హాలాయుధుఁడు రౌద్రమూర్తి యగును.

అర్జు—(భీమునకుఁ దనతొడలు చఱచి సంజ్ఞసేయును)

భీము—దుర్యోధనుతొడపై గొట్టును.

దుర్యో—అక్కటా! ఊరుభాగంబునఁగొట్టి యుద్ధధర్మంబునకు బొల్పడి తివిరా దుర్మతీ! (పడిపోవును)

భీము—ఓరీ దుష్టుఁడా! ఏకవస్త్రయగు పాంచాలి నానాడు సభలో పరాభవించిన పాపమునకు దగినఫలం బనుభవింపుము. (కిరీటము దన్నును)

బల—భీమసేన! నాభికి క్రింద గొట్టు టేటిధర్మము? ఇదిగో కాచుకొనుము (భీమునిపై నాఁగలి జోఁపును)

కృ—(వారించి) అన్నా బలరామా!

గీ. ప్రతినదీర్చుట క్షత్రియులకుఁ బరమధర్మ
మగుట మనమునఁ జర్చింపు మసలసుతును
కద సుయోధనుతొడలు భగ్నములు సేయు
వాడనుగా సభ బూనినవాడు గాఁడె.

అదియునుగాక మైత్రేయమహాముని శాపముకూడ గలదుగదా!

బల—ఇట్టి యధర్మయుద్ధము జూచుటకేనా సన్నాహపడినది దుర్యోధనుఁ డుత్తమలోకముల బొందుఁగాక. నీవు కపటనాటకసూత్రధారివై యిదంతయు జేయుచుంటివి. నాకేల? నేబోయెద. (పోవును)

ధర్మ—భీమసేన!

చ. తలయది యేలతన్నెద వధర్మముఁ జేయుట కార్యగోచరుగా
వలపడె రాజరాజనుజవర్గము దిక్కుసంధుకొసేయుం
గలవరివారముం దెగిన గౌరవమొందగ బోరి నేఁ గిటి
స్థలమునబడ్డనీ తులువకుం దండముచేత జనంబు మెచ్చునే?

కృష్ణ—యుధిష్ఠిర!

ఆ. బంధునాశకుండు పాపాత్ముఁడీసుయో
ధనుఁడు హాని సమరధరణిఁ గూల్చి
శిరము దన్నె భీముఁడు యంగనిది యధ
ర్మం బనీకు నేల మూఁగఁ జెప్పుము.

- ఆతనిఁ దలదన్నుటయుఁ బ్రతిజ్ఞలోఁ గలదు

ధర్మ—జరిగినదానికై వగవనేల?

గీ. ఇతఁడు పరచిన పాటులు హృదయమునీలి
తంబులై భీమసేనుండు తగిన్రుబూలె
జేమి సేయఁగవచ్చుఁ బోనిమ్ము కృష్ణ
పాపఁడింగిరియు కేటికిఁ బద్మనాభ.

భీము—అన్నా! యుధిష్ఠిర ఇంకను యీటికిఁ జింతింపనేల?

చ. పరిభవకారియైన కులపాంసనిఁ బాపాత్ముఁ గూల్చెద
త్పరమతివై సమబొంచి పావనిశ్చయ [illegible]
స్థురులగుచున్న నేనుండుమన మూరకుంతూను జొంబలంబఁ ద్రుం
గిరితనికంబు యున్న వాహిలికిం బలిసిరూగంపు మున్నతిక్.

[illegible]—రమ్మ ధర్మజా ఈయన సింహాళి కిట్టివారణ మింతయుఁ దగి
యున్నది. ద్రౌపదియును [illegible] చేసినది.

ఆ. నేలఁ గూలి ప్రమానమోతె యున్నయి
ప్పాపకర్ముగుడిచి వాడి తెరఁగు
తేటపడఁగ మాటలాడఁడు నేల మీ
రెక్కుఁడెరదముల మహీశులార.

దుర్యో—గోపాలనీవే యీయుధర్మమునకుఁ గారకుఁడవు మొదటినుం
డియు నీవు కపటమార్గమువర్తివయ్యె మెలఁగుచుంటనే జూడ
కపోతిమి.

సీ. కంసచాణూరముష్టికాసుర నీవు రా
జ్యాంబుఁ గృపఁగను లజ్జయు లేక
ప్రేలెదు నీవుసెప్పినఁ బార్థుచేసిన
సన్నఁగ్రైకొని గదాసంగరంబు
పాడిదొరంగి యుప్పొంగెధర్ముఁడు నై చెఁ
గాక చక్కటితోడి కయ్యమైన
లీలమిమ్మందర నేలపాలుగఁజేయ
నే శిఖండిగడంగి యేసినంగ
గీ. నర్జునుఁడు శాంతనవుఁ గూల్చునట్లు చేసి
శత్రుగురుఁడాపునకుఁ బాండవాగ్రజుచే
బొంకుమన పంచి తలదంబు పుడమిఁ గుంగ
గర్ణుఁ జంపించి తేమనగలదు నిన్ను

అదియుఁగాక భూమిగ్రహపుచేయి నరికించితివి నీమాయవలనగాక నా నర్జునుడు సైంధవుని జంపఁగలఁడా? ఒక్కటనేల? అన్నియు నీవు జేసితివి.

కృష్ణ—నరకే నీవా! అపకారములొనర్చిన విన ... నీవే మాకంటె ఘనుడవు భీమునిచే నా కాలు విరుగఁ జేసితివి ... నీవు ద్రోయించితివి లాక్షాగృహము దహింపఁజేసితివి మా యాదార్త్రితులైన పాండవులకు భాగ్యము సమకూర్చితివి ఏకవస్త్రయై యున్న ద్రౌపదిని కొలువున బరిభవించితివి

దుర్యో—కృష్ణా! నను స్త్రీభోగములనుభవించిన నాకు వేఱుచింత లేదు.

చ. చదివితి నెల్ల వేదములు జన్నములొప్పుగఁ జేసితి నెరమా
న్పదమగుసత్కీర్తిఁబొల్చి నరనాకు తెల్లముగొల్ల గంటిదు
ర్మదరిపుగాథ గర్వమడఁ ... యొనర్చితిం దగం
దుదికిని మిత్రబాంధవులతో ద్రిదివంబున కేఁగుటొప్పదే.

(పుష్పవర్షము దేవతలు కురిపింతురు)

ధర్మ—అక్కటా! దుర్యోధనా!

కృ—ఏమిది? ఈవిచారమిపుడేల?

సీ. గాంగేయ గురుకర్ణ కౌరవపతులచే
కోటియుసిఁ బడిమూర్చఁ ...
మునిమీఁదు వగవకఁ దద్దొరలశస్త్ర
వేదులు ప్రస్ఫుటవిక్రమములగాన
నదరి వారల గెల్వఁ గరిది గావున నేను
బహువిధోపాయములఁ బన్ని యిట్లు
దీర్చితిఁ గాకయు త్రివక్రగాత్రుల
లలఁతులఁ బోరఁ గేయఁగలరె

గీ. వారివిధి యుద్ధమునఁ బాపంగఁ జేయు
నై చఘటనలు దప్పింప నేవికెంబె
మరలు దనజులఁగెల్చినచోవ్వ లిట్టు
సంతసమునకు మయము పనులే ?

ధర్మ—గాంధారీదేవి పుత్రశోక పీనశోకయై యుండుగావున నామె నూఱ
డించుట మనకుఁ గర్తవ్యము కదా.

కృ—మీరేలనచో నామె కోపాగ్నిగ్రస్తయై యున్నకతంబున శపిం
చును నేనేగెదను.

(నిష్క్రమింతురు.)

[కృప కృత వర్మాశ్వత్థామలు ప్రవేశింతురు]

అశ్వ—హా! దుర్యోధన,

చ. అనిమిషవాహినీశలయుఁ దప్పుగుకుండుచు నీకు నెప్పుడుం
గనువెలుఁగై చరించుతురి విక్రమణ గర్వమునున్న నీనుఁడుకా
నినునొకరు పట్టుబాటు రవినీతులోకో నృప వారలెల్లనె
మ్మునముున కంకిలేక యొకమాటును నిక్కడజేర రెవ్వరున్.

దుర్యో—గురుపుత్ర, విచారించిన బ్రహ్మాజనమేమికలదు సకల
రాజన్యసేనానియుండవై మన్నగాంచిన నేను నేడు భీముచే గదచే
నూరుభాగంబున నధర్మముగా గొట్టబడిపోయితిని. నదిగాక
నతడు నాకిరీటంబును దన్ని యవమానపఱచె

అశ్వ—ఏమీ! దుర్మార్గుడగు వాయునందనుడు నిన్నటులు పరాభవించెనా!

ఉ. పాండవులట్లు మిత్రజనకు శాపవిధిం దెగ జూచినప్పుడుం
జండతరప్రకోపము నవద్యపుశోకము నిట్లు చిత్తమొం
దొందగలింపవే యపుడె గొంతు సుదర్శనకోవిదుండ నాగను
ద్దండ మదస్త్రవహ్ని బెదగ్గుం జేయ దొట్టుపటుందుదున్.

గీ. వినుము సత్యంబుపలికెద మనుజనాథ
యెడరి యుండక పాంచాలురాదిగా గ
గలుగు బాంధవమిత్రసంఘములతోడ
గూడ నేడిదె కృష్ణుండు చూడ ద్రుంతు

దుర్యో—గురుపుత్ర నీకిదే సైన్యాధిపత్యమిచ్చుచున్నాడ. నీవు తిరిగి
వచ్చునంతదాక నేను జీవించియుండెదనో లేదో.

(అశ్వత్థామాదులు నిష్క్రమింతురు)

దుర్యో—అక్కటా, ఈరాత్రి యెట్లుగడచునో గదా!

అశ్వ—(ప్రవేశించి) రాజరాజ,

సీ. అమృతంబునింపు కర్ణములకునొనగెడు
మాటలాకర్ణింపు మనుజనాథ
శాత్రవశిబిరంబు సౌప్తికవేళ బ్ర
వేశించి నీచు గిరీశమయాత్ము
దౌలుతధృష్టద్యుమ్ను ద్రుంచితి బశుమర
ణంబుగా దదనంతరంబ కవిసి

వానిబంధువులనెల్ల వరుసగీల్కడగించి
ద్రౌపదీసుతుల నందఱనుబొడని
యెందుకెదుకంగ జాలియుప్పాండవులనెల్ల
దునియుపెంట గాడ మయఁబఱతుఁ
నెల్ల నటికిని బాంధవులేవ్వరును ము
రారిసాత్యకియును నా బాధిందరు.

దుర్యో—నిక్కముగ నేను ధన్యుఁడనైతిని. మహాత్మా! నీవొక్కరుండవే నాహృదయము మొనరించితివి.

ఆ. కర్ణసుసము పెద్దలుం గొనియాడుదురు
మతనిదం బె శల్యుండధికుడండ్రు
రతఁడు నీట్టియాక్రమంబునసాకుఁ
ప్రియుబాటునీలజాలరే మహాత్మ
మీరికతోంతు నేసిక దిదివ బుంకకొగిదు.

అబ్బా! (పడిపోవును)

తెరవ్రాలును

సంపూర్ణము

సీ

అనుబంధము 1

అభిమన్యుడు—మోహన ఆట.

నేనిదె నేగెద కదనంబునకున్ నిఖిలజనంబులు మెచ్చన్
అతనిగూఢమగు పద్మవ్యూహము నతిరయమున నే జొత్తున్
సాకీ. ఓ జనకులార నన్నాశీర్వదించి యంపుడీ
అజహరాదు లగ్గించునట్లుగాన్
అందఱునద్భుతమొందునట్లుగా ఆచార్యుం డాహా యనునట్లుగా
జలజవ్యూహముఁజొచ్చెద గెలిచెద కౌరవయోధుల ॥నేనిదె॥

అనుబంధము 2

అర్జునుడు—ముఖారి ఏక

అకటకటా! విధీ! ఏమిసేతుగా
నాకత్యంత ప్రేమమున్ నాకత్యధిక సంతోషమున్
చేకూర్చెడు తనూభవుని చేతులార జంపుకొనట ॥అకటకటా॥
చిత్తమందు సదయుంచెను చింతయింతయును మదిన్
తత్తరమునించె హృదివిధాత్మసి నిర్దయన్ ॥అకటకటా॥

అనుబంధము 3

దుర్యో—శల్యునితో పుట 60

కన్నడ—రూపకం

మద్రేశ్వరా! నామానమునీవిక కాపాడగరావే ॥ఓ॥
పూజనీయుడైన యువ్విజయు మదమడంపబోమా ॥ఓమద్రే॥
అతులితశౌర్యనిలాన మెప్పగా అంగరాజు పోరాడుచుండగా
హరికెదురుగ నరదముపై నద్భుతముగ నడవగ బోమ్మా ॥మద్రే॥

అనుబంధము ౪

కర్ణుడు—అర్జునునితో పుట 75

యమునాకళ్యాణి—ఆట

ఇటులగునా యర్జున యీవేయుటు సేయబోవ ||నిటు||
పటుతరపరాక్రమాఢ్యుడవు భవ్యచరిత్రుడవీవ
పటువైన యరదపు చక్రము దిటవుగ భూమిన్ దిగంబడెను ||నిటు||
రథస్థుండవై యీవుంటివిగా రథము లేక నేనుండినప్పుడీ
యధర్మమదియను వధింపబూన యధర్మమవని పల్కుచుంటినే ||నిటు||

అనుబంధము ౫

దుర్యోధనుడు

ముల్తానీ—ఆది

కరుణానిలయుండైన రమేశుడు కినుకబొందగ దుర్గతికల్గెన్ ||కరు||
బంధునాశము చెయ్య సంధుడై సజనకుని
హృదయము చింతామయమయ్యెన్ ||కరుణా||
కటకటా గోపాలుని కపట నాటకమిది
కఠిన విధి నాకీ కష్టములను గూర్చె ||కరుణా||

శ్రీ కొండపల్లి ముద్రాశాల, రాజమండ్రి. ఇ. జ. 14—1947—500

స్త్రీ త్యాగము

రచయిత్రిః యమ్. ఏ. కాంచన.

ప్రపంచములో సుగుణములు అనేకములుండుటకు ప్రధానమైన కారణాలలో ముఖ్యంగా పేర్కొనదగినది త్యాగము. ఈ త్యాగమహిమ పురాణాలలోనే అతీతంగా కనపడుతుంది. వెన్నముకనిచ్చిన త్యాగము ఒడలు కోసియిచ్చిన త్యాగము, తన ప్రాణాధారమైన వస్తువుల నిచ్చిన త్యాగము ఇలాటివన్నీ పురాణత్యాగాలు. సాంఘిక త్యాగమనేది దేశంలో లేనేలేదు మహాత్ముడు మొదలగువారి త్యాగము కూడా సాంఘిక త్యాగము కానేరదు. ఇంతకూ ఇది పురాణత్యాగమూ కాదు—పురుష త్యాగమూ కాదు— స్త్రీ త్యాగము—పైగా కాంచన త్యాగము. ఇందు అన్నపూర్ణాగౌరీపతుల యమునాప్రేమతో గూడిన ప్రణయము అందుకై అన్నపూర్ణ సవతితల్లి మోసి పెంచిన తల్లిని గారాబంగా పెంచిన తండ్రిని విడిచి ప్రేమించిన పేదవాడగు మేనత్తకొడుకుతో గృహత్యాగ మొనరించి చూపిన త్యాగము, గిరిజావధానులు తమయింట నద్దెకుండి దారిద్ర్యభారంతో క్రుంగిపోతున్న అన్నపూర్ణాగౌరీపతులకు వసతివస్త్ర ఉచితంగా ఇచ్చి, గౌరీపతిని ప్రేమించి యతని సుఖజీవనమునకు వలసినంత ధనమిచ్చి ఉపచరించిన ధనతిమ త్యాగము, కూతురు పెంపుడుజీవితానికి లోబడ్డ చెంగి తుట్ట తుదను కామె కాంక్షించిన గౌరీపతికి కళ్యాణపెళ్ళి చేయుటాని కంగీకరించి సంఘాన్ని శిక్షించి చూపిన త్యాగము—అన్నిటికంటె అన్నపూర్ణ దన ప్రణయారాధకుని ప్రేమరసంలో నాలుకచాపి యున్నగానే సగభాగం ఉమకిచ్చి తృప్తిపొందిన సంచిన త్యాగము త్యాగమహిమార్ణవ మహోన్నంగేలాగు వర్ణించబడ్డాయో, కొలదికాలంలో రివ్ని రంగం మీదన్నా సినిమా తెరమీద చూపుతున్నారు గమనించండి.

వెల రు 1—8—0